


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 266, పేజీలు - 08

సోమవారం, ఫిబ్రవరి 10, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



# మోదీ సర్కారుపై పోరు

## - దక్షిణాది రాష్ట్రాలకు రేవంత్ పిలుపు

**- వన్ నేషన్ వన్ ఎలక్షన్ కాదు - ప్రధాని మోదీ అసలే అజెండా అదే**

**- దక్షిణాది రాష్ట్రాలు కలిసి పనిచేయాలన్న సీఎం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాపలై వివక్ష చూపుతోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాజ్యాంగ బద్ధంగా మనకు రావాల్సిన హక్కులు సాధించుకునేందుకు పోరుడుదామని దక్షిణాది రాష్ట్రాలకు ఆయన పిలుపునిచ్చారు. కేరళలోని తిరువనంతపురంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్.. డీలిమిటేషన్ ఎజెండాతో మోడీ ముందుకు సాగుతున్నారన్నారు సీఎం రేవంత్. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయన్నారు. పార్లమెంట్ స్థానాలు తగ్గుతాయని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణ పాటించడం వల్ల పార్లమెంట్ స్థానాలకు గండిపడే ప్రమాదం ఉందన్నారు. దీనిపై దక్షిణాది రాష్ట్రాలు గళం విప్పాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతోందని, 1 ట్రిలియన్ ఎకనామీ లక్ష్యంగా కార్యాచరణ ప్రారంభించిందన్నారు. దీంతో దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని సీఎం రేవంత్ వివరించారు. పదేళ్లు తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం 25 వేల కోట్ల పెట్టుబడులే తెచ్చిందని కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 14 నెలల వ్యవధిలోనే 1.82 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిందని రేవంత్ వెల్లడించారు. తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సీఎం రేవంత్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహకరించుకున్నా తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరాన్ని క్లీనెస్ట్, సేఫెస్ట్, సిటీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు మూడువేల ఈవీ బస్సులను కొనుగోలు చేశామన్నారు. అంతేగాక, గ్రీన్ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామని సీఎం రేవంత్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో సంస్థలను ఆకర్షించగలిగామన్నారు. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫార్మా రంగాల అభివృద్ధిపై దృష్టి పెట్టామని సీఎం రేవంత్ వివరించారు. యువతలో ఉన్న నైపుణ్యాలను బయటకు తెచ్చేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ తెలిపారు.

### రేవంత్ రెడ్డి ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఇవే..

- ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదు. ఎన్నో వాగ్దానాలు చేశారు కానీ వాటిని నెరవేర్చలేదు. తెలంగాణ జీడీపీ సుమారు 200 బిలియన్ డాలర్లుగా ఉంది 2035 నాటికి ఒక ట్రిలియన్

2లో..

# ఢిల్లీ సీఎం పదవికి ఆతిశీ రాజీనామా

## - లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేఖ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మొత్తం 70 స్థానాలు ఉన్న ఢిల్లీ అసెంబ్లీలో ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. ఈ ఫలితాల్లో అధికార ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితం కాగా ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ 48 స్థానాల్లో గెలిచి 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేసింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీలో అధికార మార్పు జరగనుంది. ఇందుకోసం ఇప్పటివరకు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆతిశీ ఆదివారం రాజీనామా చేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు తన రాజీనామా లేఖను ఆతిశీ సమర్పించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా అగ్రనేతలు ఓటమి పాలయ్యారు. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సౌరభ్ భరద్వాజ్ ఘోర ఓటమిని చవిచూశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ మాత్రం కల్కాజీ

2లో..

# ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు మావే

## -ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో బీజేపీని గెలిపించాలన్న బండి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీనే గెలుచుకుంటుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. పూర్తి కమిట్ మెంట్ తో పనిచేసే క్యాడర్ బీజేపీకే సొంతమని అన్నారు. ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయని ఆ రెండు పార్టీల మధ్య క్విడ్ ప్రో కో నడుస్తోందని ఆరోపించారు. వివిధ స్కాముల్లో ఉన్న బీఆర్ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేయడంలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలుపు కోసం బీఆర్ఎస్ అంతర్గతంగా పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందాలను ఎండగట్టాలని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలకు చెప్పాలని బీజేపీ నేతలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం ప్రజలు వేచిచూస్తున్నారని

2లో..



# రూటు మార్చిన చంద్రబాబు


## - కీలక నిర్ణయం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో రాజకీయంగా ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పాలనా పరంగా కీలక నిర్ణయాలకు సీఎం చంద్రబాబు సిద్ధమయ్యారు. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం పైన ఒత్తిడి పెరుగుతోంది. ఆర్థికంగా సమస్యలు ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి. సూపర్ సిక్స్ హామీ ల అమలు పైన ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. ఈ క్రమంలో చంద్రబాబు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పథకాల అమలుకు నిర్ణయించారు. అందులో భాగంగా ఈ నెల 28న ఏపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టే 2025-26 వార్షిక బడ్జెట్ పైన భారీ అంచనాలు కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పూర్తి స్థాయి తొలి బడ్జెట్ ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాల నిర్వహణ పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 28న బడ్జెట్ ప్రవేశ పెట్టాలని నిర్ణయం తీసుకుంది. జూన్ లో ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన ప్రభుత్వం నవంబర్ లో పూర్తి స్థాయి అంచనా లతో బడ్జెట్ ను సభలో ఆమోదించింది. ఇప్పుడు వార్షిక బడ్జెట్ ను సభ ముందుకు తీసుకొస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటుగా పాలనా పరంగా ప్రాధాన్యతలను ఖరారు చేస్తూ బడ్జెట్ లో ప్రభుత్వం ప్రతిపాదనలు చేసేందుకు సిద్ధమైంది.

### - బడ్జెట్ ప్రతిపాదనలు

అమరావతి, పోలవరం కు కేంద్రం నుంచి రుణాలు - నిధులు ఖాయం కావటంతో బడ్జెట్ లో ఈ రెండు ప్రాజెక్టుల పైన ఎలాంటి అంచనాలు ప్రతిపాదిస్తారనేది కీలకంగా మారుతోంది. అదే విధం గా సంక్షేమ పథకాల అమలు విషయంలోనూ

2లో..




# కిరణ్ రాయల్‌పై ఆరోపణలపై విచారణ


## - పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇంఛార్జ్ కిరణ్ రాయల్‌పై వస్తున్న ఆరోపణల నేపథ్యం ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కిరణ్ రాయల్‌పై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని పవన్ కళ్యాణ్ కాన్ఫ్లిక్ట్ కమిటీని ఆదేశించారు. అంతేగాక, అంతర్గత విచారణ పూర్తయ్యే వరకు కిరణ్ రాయల్ పార్టీ కార్యక్రమాలకు

2లో..

# మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా



**ఇంఫాల్ (ప్రశ్న న్యూస్)** మణిపూర్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన బీరెన్ సింగ్.. రాజ్‌భవన్‌లో గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిసి తన రాజీనామా లేఖను అందజేశారు. జాతుల మధ్య వైరంతో గత కొన్ని నెలలుగా మణిపూర్‌లో అల్లర్లు జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే అల్లర్లను అరికట్టడంలో బీరెన్ సింగ్ విఫలమయ్యారంటూ ఆయనపై విమర్శలు వెల్లువెత్తాయి.

2లో..

# దద్దరిల్లిన దండకారణ్యం

## - 31 మంది మావోయిస్టుల మృతి

**ఛత్తీస్‌గఢ్ (ప్రశ్న న్యూస్)** ఛత్తీస్‌గఢ్ అడవులు మరోసారి రక్తమోడాయి. కాల్పుల మోతలతో దండకారణ్యం మార్మోగింది. తాజాగా చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్.. మావోయిస్టులకు భారీగా ప్రాణ నష్టాన్ని మిగిల్చింది. కోలుకోలేని దెబ్బ కొట్టింది. భారీగా ఎదురుకాల్పులు చోటు చేసుకోవడం రెండు నెలల వ్యవధిలో ఇది నాలుగోసారి. తాజా ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మరణించారు.

2లో..



## 3 జాబితాలుగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు

**- వారికే తొలి ప్రాధాన్యం**

2లో..



## చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై దాడి

**- ఆలస్యంగా వెలుగులోకి ఘటన**

2లో..



## నక్సలిజంను రూపుమాపుతాం

**- ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై అమిత్ షా స్పందన**

2లో..



# కులగణన.. ఓ చిత్తు కాగితం

## - బీసీల జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారు

## - బీసీ జనాభా గణనపై రీ సర్వే చేపట్టాలని డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే నివేదికలో బీసీల జనాభాను 5 శాతానికి పైగా తక్కువగా చూపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు . రాష్ట్ర ప్రభుత్వం కులగణనపై అసెంబ్లీ, మండలిలో కాంగ్రెస్‌ను ప్రశ్నించినట్లు కేటీఆర్ చెప్పారు. బీసీల జనాభాను తక్కువ చేసి చూపించడం కారణంగా ఆ సామాజికవర్గం వారు ఆందోళనలో ఉన్నారని అన్నారు. బీసీల జనాభాపై రీ సర్వే చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వే తప్పు అన్నట్లు, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అవమానిస్తుందని విమర్శించారు.

2లో..

## వైభవంగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరాలయంలో

# మహా కుంభాభిషేకం

## - హాజరైన శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో మహాఘట్టం మహాకుంభాభిషేకం ఆదివారం వైభవంగా జరిగింది. తుని తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా ఈ మహాకుంభాభిషేకం పూజలు ఘనంగా జరిగాయి. ప్రధాన ఆలయం,

2లో..



# ఢిల్లీ సీఎం పదవికి ఆతిశీ రాజీనామా

నియోజకవర్గం నుంచి స్వల్ప తేడాతో గెలుపొందారు. ఒకానొక దశలో వెనుకంజలో ఉన్న ఆతిశీ, చివర్లో పుంజుకుని బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరిపై 3521 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అయితే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మాట్లాడిన ఆతిశీ ఈ ఎన్నికల్లో ఓటమి ఆప్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పేర్కొన్నారు. ఇక తనపై నమ్మకం ఉంచి తనను గెలిపించినందుకు తన నియోజకవర్గం కల్కాజీ ఓటర్లకు ఆతిశీ ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ చేస్తున్న అక్రమాలు, అవినీతికి వ్యతిరేకంగా తమ పార్టీ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని ఆతిశీ స్పష్టం చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ మద్యం కేసులో గతేడాది జైలుకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ కేసులో కొన్ని నెలల పాటు జైలులో ఉన్న కేజ్రీవాల్‌కు గతేడాది సెప్టెంబర్‌లో బెయిల్ మంజూరు అయింది. దీంతో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చిన తర్వాత కేజ్రీవాల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన ఆయన తాను ఏ తప్పు చేయలేదని ఢిల్లీ ప్రజలు నమ్మేవరకు, తిరిగి ఎన్నికల్లో గెలిచేవరకు ఢిల్లీ ముఖ్యమంత్రి పదవిలో ఉండనని ప్రకటించారు. ఈ క్రమంలోనే ఢిల్లీకి కొత్త ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా గతేడాది సెప్టెంబర్‌లో ఢిల్లీ సీఎంగా ఆతిశీ ప్రమాణ స్వీకారం చేశారు.

# రూటు మార్చిన చంద్రబాబు

నిధుల కేటాయింపు ఈ బడ్జెట్ లో చేయాల్సిన అవసరం ఉంది. భారీ ఖర్చుగా చెబుతున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తో పాటుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైన ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించనున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో మరో కీలకమైనదిగా భావిస్తున్న ప్రతీ మహిళకు నెలకు రూ 1500 అమలు విషయం పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది బడ్జెట్ ప్రతిపాదనల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**- రైతులు - మహిళల కోసం**

తల్లికి వందనంలో భాగంగా ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ లెక్కన ఎన్ని మేర ఖర్చు అవుతుందనే అంచనాలను అధికారులు సిద్దం చేస్తున్నారు. సుమారు రూ 10 వేల కోట్ల వరకు అవసరం అవుతుందనేది ఏపీ అధికారులు అంచనా. అదే విధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతీ రైతుకు రూ 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. పీఎం కిసాన పథకం కింద ఇస్తున్న రూ 6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం మరో 14 వేలు కలిపి ఈ పథకం అమలు చేయనుంది. విడతల వారీగా అమలు దిశగా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పథకం కోసం నిధుల కేటాయింపుతో పాటుగా అమలు పైన బడ్జెట్ లో స్పష్టత ఇచ్చే విధంగా కసరత్తు చేస్తున్నారు.

**- కేటాయింపులు ఎలా**

ఇప్పటికే ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం మే నెలలో జూన్ లో తల్లికి వందనం అమలు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. మత్స్యకార భరోసా నిధులను సైతం అదే సమయం లో విడుదల చేయాలని భావిస్తోంది. వీటితో పాటుగా ఫీజు రీయింబర్స్ మెంట్ ఉద్యోగుల పెండింగ్ నిధుల విడుదల గురించి బడ్జెట్ లో ప్రతిపాదించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక, సాగు నీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు పైన అధికారులకు ప్రతిపాదనలు అందాయి. పెరగని రెవిన్యూ.. పెరుగుతున్న అప్పుల వేళ ఆర్థిక నిర్వహణ భారంగా మారుతోంది. దీంతో ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ పైన రాజకీయంగా ఆసక్తి నెలకొంది.

# ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు మావే

బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులే దొరకడంలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేడంటేనే పరిస్థితి అర్థమవుతోందని అన్నారు. విద్యా వ్యవస్థను మొత్తం అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే తప్పుల తడక అని బండి సంజయ్ విమర్శించారు. బీసీల లెక్క పెరగాలి కానీ, ఎలా తగ్గుతుంది? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఎన్ని నిధులు ఇచ్చామో చర్చకు తాము సిద్ధం అని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# కిరణ్ రాయల్‌పై ఆరోపణలపై విచారణ

దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి పీ హరిప్రసాద్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. సమాజానికి ప్రయోజనం లేని విషయాలను పక్కన పెట్టి ప్రజలకు ఉపయోగపడే అంశాలపై దృష్టి సారించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పవన్ కళ్యాణ్ సూచించినట్లు పేర్కొన్నారు. కాగా, తనకు కోటి రూపాయలు ఇవ్వాలంటూ కిరణ్ రాయల్‌పై ఓ మహిళ ఆరోపణలు చేయడం, అందుకు సంబంధించిన వీడియోలు బయటకు రావడం కలకలం రేపాయి. 2013లో తీసుకున్న డబ్బులు ఎప్పుడో తిరిగి ఇచ్చేశానని, కానీ, ఇచ్చేసిన డబ్బులను, మార్ఫింగ్ వీడియోలతో వైసీపీ నేతలు ఆ మహిళతో కలిసి కుట్ర పన్ని ఇలా చేస్తున్నారని కిరణ్ రాయల్ ఫిర్యాదు చేశారు. ఈ అంశం త్వరలోనే కోర్టులో రిట్ పిటిషన్ వేయబోతున్నానని తన ఫోన్ కేసు హైకోర్టులో ఉందని తెలిపారు. కాగా, కిరణ్ రాయల్ తన వద్ద కోటి రూపాయలకుపైగా అప్పు తీసుకుని మోసం చేశారంటూ ఓ మహిళ సెల్ఫీ వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. కోటి రూపాయల నగదుతోపాటు 25 సవర్ల బంగారం కూడా తీసుకున్నారని కిరణ్ రాయల్ పై ఆరోపణలు చేసింది. ఆ మొత్తం తిరిగి ఇవ్వాలని అడుగుతుంటే బెదిరిస్తున్నారని, తనకు చావే శరణ్యమని సదరు మహిళ సెల్ఫీ వీడియోలో పేర్కొంది. ఈ వీడియో నెటింట వైరల్ కావడంతోపాటు కిరణ్ రాయల్‌కు సంబంధించిన ఓ ఆడియో, వీడియోలు లీక్ కావడం కలకలం రేపుతున్నాయి. ఈ క్రమంలోనే జనసేన అధిష్టానం చర్యలకు ఉపక్రమించింది.

# మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండ దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయినప్పటికీ బీజేపీ అధిష్టానం ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కానీ మణిపూర్‌లో తాజా రాజకీయ పరిస్థితులు, గత కొన్ని రోజులుగా పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చల నేపథ్యంలో బీరెన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆదివారం ఉదయం ఢిల్లీలో.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో బీరెన్ సింగ్ భేటీ అయ్యారు. అనంతరం బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ చేతికి అందజేశారు. తన రాజీనామా లేఖలో బీరెన్ సింగ్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. మణిపూర్‌లోని ప్రతి పౌరుడి ప్రయోజనాలను కాపాడటం కోసం సకాలంలో చర్యలు తీసుకోవటంతో పాటుగా అవసరమైన సమయంలో జోక్యం చేసుకుంటూమణిపూర్ నాగరికత, చరిత్ర గొప్పది, విభిన్నమైనదన్న బీరెన్ సింగ్ మణిపూర్ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవాలని సూచించారు. సరిహద్దు చొరబాట్లను అరికట్టడం సహా అక్రమ వలసదారులను పంపించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాలు సహా నార్కో టెర్రరిజంపై పోరాటాన్ని కొనసాగించాలని రాజీనామా లేఖలో కోరారు. బయోమెట్రిక్ పర్యవేక్షణతో రివైజ్డ్ ఫ్రీ మూవ్‌మెంట్ రిజైమ్‌ని కఠినంగా అమలు చేయాలని కోరారు. సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. మరోవైపు మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామాపై గవర్నర్ అజయ్ కుమార్ భల్లా త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు. అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులు అమలు చేసినందుకు రాజీనామా లేఖలో కేంద్ర ప్రభుత్వానికి బీరెన్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఇలాగే తన మద్దతును కొనసాగించాలని ఆయన కోరారు. అలాగే పలు ప్రాధాన్య అంశాలను ప్రస్తావించారు.

# కులగణన.. ఓ చిత్తు కాగితం

కర్ణాటక సీఎం సిద్ధ రామయ్యను ఆహ్వానించి కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ హామీ ఇచ్చిందని, బీసీ సబ్ ప్లాన్, బడ్జెట్‌లో లక్ష కోట్లు బీసీలకు ప్రకటిస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని కేటీఆర్ అన్నారు. బీసీలకు కొత్తగా 16 కార్పొరేషన్ ఛైర్మన్లు ఏర్పాటు చేస్తామని చెప్పారని అన్నారు. బీసీ ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ అడగాలని, కులగణన పూర్తిగా తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. కుంటిసాకులు వెతికి బీసీలకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ విమర్శించారు. ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ కూర్చుని ఛాయ్ తాగితే రాజ్యాంగ సవరణ అవుతుందని కేటీఆర్ అన్నారు. కులగణనలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొనలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దద్దరిల్లిన దండకారణ్యం

సంఘటన స్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలు లభించాయి. సంఘటన స్థలంలో మిగిలివున్న నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పీ సుందర్ రాజ్ తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసులు కూడా ప్రాణాలను కోల్పోయారు. ఇప్పటివరకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలను యాంటీ నక్సలైట్స్ జాయింట్ యాక్షన్ టీమ్ స్వాధీనం చేసుకుంది. పోస్ట్‌మార్టమ్ కోసం వాటిని జిల్లా ఆసుపత్రికి తరలించింది. ఛత్తీస్‌గఢ్ బిజాపూర్ జిల్లా తాజాగా ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఇంద్రావతి నేషనల్ పార్క్ ఏరియాలో విస్తరించిన అడవుల్లో మావోయిస్టులు సమావేశమైనట్లు పక్కా సమాచారం అందిన నేపథ్యంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ బలగాలు, స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. పెద్ద ఎత్తున కూంబింగ్ నిర్వహించారు. ఈ ఉదయం కూంబింగ్ కొనసాగుతున్న సమయంలో మావోయిస్టులు తారసపడ్డారు. పరస్పరం ఎదురుకాల్పులకు దిగారు. ఈ ఉదయం మొదలైన ఈ ఎన్‌కౌంటర్ కొన్ని గంటల పాటు ఏకధాటిగా కొనసాగాయి. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మరణించారు. తొలుత వారిని లొంగిపోవాలంటూ హెచ్చరించామని, దీన్ని పట్టించుకోకుండా మావోయిస్టులు కాల్పులకు దిగారని పీ సుందర్ రాజ్ తెలిపారు. ఈ ఘటనలో మొత్తం 31 మంది మావోయిస్టులు మరణించారని, మృతదేహాలన్నింటినీ ఇంకా స్వాధీనం చేసుకోవాల్సి ఉందని సుందర్ రాజ్ చెప్పారు. మరికొందరు మావోయిస్టులు తప్పించుకున్నట్లు సమాచారం ఉందని, వారికోసం పెద్ద ఎత్తున అటవీ ప్రాంతాలను జల్లెడ పడుతున్నామని చెప్పారు. చివరి మూడు నెలల్లో ఛత్తీస్‌గఢ్‌లో పెద్ద ఎత్తున ఎదురు కాల్పులు చోటు చేసుకుంటూ వస్తోన్న విషయం తెలిసిందే. డిసెంబర్‌లో సుక్మా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కూడా 10 మంది మావోయిస్టులు మరణించారు. అంతకుముందు నారాయణ్‌పూర్ సమీపంలోని అబూజ్‌మఢ్ వద్ద జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు.

# వైభవంగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరాలయంలో మహా కుంభాభిషేకం

అనుబంధ ఆలయాలు, రాజగోపురం కలశాల సంప్రోక్షణ పూజలు, మహా కుంభాభిషేక పూజలు నిర్వహించారు. ఈ మహా కుంభాభిషేక వేడుకలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా స్వామివారి దర్శనానికి వచ్చిన మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపం వద్ద పీఠాధిపతికి స్వామివారి శేషవస్త్రాలు అందజేశారు. తుని పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి అనుగ్రహభాషణం అందించారు. కాళేశ్వరం ముక్తి క్షేత్రంగా ప్రసిద్ధి పొందిందని భక్తులందరికీ స్వామి ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ మహాఘట్టం మహా కుంభాభిషేకాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక సందర్భంలో స్వామివారిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. రాజగోపురాలకు సంప్రోక్షణ పూజలు, కుంభాభిషేకం కన్నులపండువగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించి పలు ఫొటోలను మంత్రి కొండా సురేఖ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం ముక్తేశ్వర స్వామికి మహాకుంభాభిషేకం జరగగా సద్గురు సచ్చిదానంద సరస్వతి పర్యవేక్షణలో ఉ.10:42 సుముహూర్తంలో కుంభాభిషేక మహోత్సవం ప్రారంభమైందని మంత్రి తెలిపారు. ఈ మహా ఘట్టం కోసం దేవాదాయ, ఇతర శాఖల అధికారులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. మహాకుంభాభిషేక మహోత్సవంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి హోదాలో తాను, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

# 3 జాబితాలుగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేయనున్న సంగతి తెలిసిందే. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయనున్నారు. జనవరి 26న పథకం ప్రారంభం కాగా తొలి దశలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పరిశీలించిన అధికారులు వాటిని మూడు జాబితాలుగా డివైడ్ చేశారు. ఖాళీ జాగా ఉండి ఇళ్లు లేనివారిని ఎల్-1 జాబితాలో చేర్చారు. ఖాళీ జాగాతో పాటుగా గుడిసె, మట్టిమిద్దెలు, రేకుల ఇండ్లు ఉన్నవారిని కూడా ఈ జాబితాలోనే చేర్చారు. ఇక సొంత స్థలం లేనివారు ఎల్-2 జాబితాలో ఉన్నారు. వీరంతా ఖాళీ స్థలంతో పాటు ఎలాంటి ఇండ్లు లేనివారు. సొంత ఇల్లు ఉండి ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న వారిని ఎల్-3 జాబితాలో చేర్చారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ప్రత్యేక యాప్ సర్వే, కుటుంబ సర్వే ఆధారంగా పై మూడు భాగాలుగా విభజించారు. దీనిప్రకారం ఎల్-1లో మ్నొత్తం 21.93 లక్షల దరఖాస్తుదారులు, ఎల్-2లో 19.96 లక్షల మంది, ఎల్-3లో 33.87 లక్షల దరఖాస్తులను అధికారులు చేర్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇంకా 2.43 లక్షల ఇళ్లను పరిశీలించాల్సి ఉందని అధికారులు తెలిపారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 562 గ్రామాల నుంచి 71,482 మందిని ఇందిరమ్మ లబ్ధిదారులుగా ఇప్పటికే రేవంత్ ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ లబ్ధిదారుల్లోనూ ఎల్-1 జాబితా నుంచి 59,807 మంది, ఎల్-2 జాబితా నుంచి 1,945 మంది, ఎల్-3 జాబితా నుంచి 5,732 మందిని, కొత్త దరఖాస్తుల నుంచి మరో 3,998 మందిని ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేశారు. తొలి విడతలో సొంతంగా ఖాళీ జాగా ఉన్నవారికే ఇండ్లను అందిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ నిబంధన మేరకు ఎల్-1 నుంచి అత్యధికంగా 59,807 మందిని సెలక్ట్ చేసింది. ఎల్-2, ఎల్-3 జాబితాలతో పాటుగా కొత్తగా వచ్చిన అప్లికేషన్ల నుంచి మరో 11,675 మందిని ఎంపిక చేశారు. తర్వాత విడతల్లోనూ ఎల్-1, ఎల్-2లోని మిగిలిన వారికే ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఎల్-3లో 33.87 లక్షల మంది లబ్ధిదారుల్లో మెజార్టీ శాతం ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులుగా ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.

# చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై దాడి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. అడ్డొచ్చిన ఆయన కుమారుడిని గాయపరిచారు. దీనిపై చిలుకూరు బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ ఆలయం సమీపంలోని రంగరాజన్ నివాసానికి శుక్రవారం నాడు పలువురు వ్యక్తులు వచ్చారు. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అందుకు రంగరాజన్ నిరాకరించారు. రామరాజ్యం పేరుతో వచ్చిన వ్యక్తుల మాట నిరాకరించినందుకు తమ కుమారుడిని తీవ్రంగా హింసించారని తనపైనా దాడి చేశారు. ఈ దాడికి పాల్పడిన వారితో పాటు పరోక్షంగా వారికి సహకరించిన వ్యక్తులను కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చిలుకూరు బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. చిలుకూరు ప్రధాన అర్చకులు రంగ రాజన్ ఇంటిపై వీర రాఘవ రెడ్డి తన అనుచరులు 20 మందితో కలిసి దాడికి పాల్పడ్డారని రంగరాజన్ కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు. తన అనుచరులతో కలిసి ఇంట్లోకి చొరబడి విచక్షణారహితంగా రంగరాజన్‌పై వీర రాఘవరెడ్డి అనుచరులు దాడి చేశారు. ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అర్చకులు మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు వీర రాఘవరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. కాగా మూడ్రోజుల క్రితం ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది.

# నక్సలిజంను రూపుమాపుతాం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మావోయిస్టులకు అతి భారీ నష్టం జరిగింది. ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో 31 మంది నక్సల్స్ మృతి చెందారు. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు జవాన్లు కూడా మరణించారు. ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. "భారత్ ను నక్సల్స్ రహిత దేశంగా మార్చే దిశగా భద్రతా బలగాలు బీజాపూర్ లో అతి పెద్ద విజయం సాధించాయి. ఈ ఆపరేషన్ లో 31 మంది నక్సలైట్లు మరణించారు. భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి" అని అమిత్ షా సోషల్ మీడియాలో వివరించారు. ఎన్ కౌంటర్ లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందడంపై అమిత్ షా విచారం వ్యక్తం చేశారు. మానవ వ్యతిరేక నక్సలిజంను అంతమొందించడంలో ఇద్దరు ధైర్యశీలురైన జవాన్లను కోల్పోయాం అని తెలిపారు.

ఇటువంటి అమరవీరులకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. మరణించిన జవాన్లకుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని అమిత్ షా వివరించారు. ఇక, 2026 మార్చి 31 లోపే దేశంలో నక్సలిజంను రూపుమాపుతామని పునరుద్ఘాటించారు. తద్వారా దేశంలో ఏ పౌరుడు నక్సలిజం కారణంగా ప్రాణాలు కోల్పోయేపరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. కాగా, జరిగిన ఎన్ కౌంటర్ లో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించిన కచ్చితమైన సమాచారం తెలియాల్సి ఉంది.

# మోదీ సర్కారుపై పోరు

డాలర్లుగా మార్చాలనుకుంటున్నాం. తెలంగాణ రాష్ట్రాన్ని హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే 3 జోన్లుగా విభజించాం. 160 కిలోమీటర్ల పొడవైన ఓఆర్ఆర్ పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతం సాఫ్ట్ వేర్, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉంది. చార్మినార్, హైదరాబాద్ బిర్యానీ, ముత్యాలకు హైదరాబాద్ ప్రసిద్ధి.

– ఓఆర్ఆర్ పరిధిలోని ఈ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెకార్ట్‌తో 100 శాతం నెట్ జీరోగా మార్పు చేయనున్నాం. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు మేం పలు కార్యక్రమాలు చేపడుతున్నాం. దేశంలోని ముంబయి, ఢిల్లీ, బెంగళూర్, చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచంలోని ముఖ్య నగరాలైన న్యూయార్క్, లండన్, సింగపూర్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్ ఉండాలనుకుంటున్నాం.

– 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ఇది భారతదేశంలోని పూర్తి హరిత, పరిశుభ్రమైన, అత్యుత్తమమైన నగరంగా ఉండనుంది. ఇది మొట్టమొదటి నెట్ జీరో సిటీ. ఫ్యూచర్ సిటీలో మేం ఏఐ సిటీని నిర్మిస్తున్నాం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మిస్తున్నాం.

– దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొన్నా. రూ.1,82,000 కోట్లకుపైగా పెట్టుబడులను తీసుకురాగలిగాం. గతేడాది రూ.40 వేల పెట్టుబడులు వచ్చాయి. బీఆర్ఎస్ కాలంలో రూ.25 వేల కోట్ల పెట్టుబడులను సాధించలేకపోయింది. హైదరాబాద్ పర్యావరణ సుస్థిరతకుగానూ మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు చేపట్టాం మూసా ఈసా నదుల కలయికే మూసీ గత 50 ఏళ్లుగా కాలుష్యం కోరల్లో చిక్కి మూసీ కనుమరుగయ్యే స్థితికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీకి పూర్వ వైభవం తేవాలనుకుంటోంది. గోదావరిని మూసీలో కలపడం ద్వారా త్రివేణి సంగమంగా మార్చనున్నాం.. అక్కడే 200 ఎకరాల్లో గాంధీ సరోవర్‌ను నిర్మిస్తున్నాం.

– దక్షిణాది రాష్ట్రాల్లో తీర ప్రాంతం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ.. ఈ నేపథ్యంలో మేం డ్రై పోర్ట్ నిర్మించనున్నాం. దానిని ఆంధ్రప్రదేశ్‌లోని సీ పోర్ట్ (సముద్ర రేవు)కు ప్రత్యేక రైలు, రోడ్డు మార్గం ద్వారా కలుపుతాం. హైదరాబాద్ వృద్ధి చెందితేనే తెలంగాణ రైజింగ్ సాధ్యమవుతుంది. అభివృద్ధి మొదట నగరాలతోనే మొదలవుతుందనేది నా భావన మేం రీజినల్ రింగు రోడ్డును, రీజినల్ రింగు రైల్వే లైను నిర్మించబోతున్నాం. ఈ రెండింటిని రేడియల్ రోడ్ల ద్వారా కలపనున్నాం.

– మేం ఎనర్జీ పాలసీని విడుదల చేశాం. ఈవీలపై ఉన్న అన్ని పన్నులను తొలగించాం. ఈవీల అమ్మకాల్లో దేశంలోనే తెలంగాణ తొలి స్థానంలో ఉంది. రాష్ట్రంలోని 3 వేల ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఈవీలుగా మార్చనున్నాం. ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య ఉన్న సెమీ అర్బన్ ఏరియాను మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌గా మార్చబోతున్నాం. ఇది చైనా1 అనే మా వ్యూహానికి ప్రపంచానికి సమాధానంగా నిలవనుంది.

– ఔషధాలు, విత్తనాల ఉత్పత్తిలో తెలంగాణ ముందువరుసలో ఉంది. వాటికి అదనంగా ఎఫ్ఎంసీజీ, రక్షణ, రాకెట్స్, స్పేస్, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ముందు వరుసలో నిలవాలనుకుంటున్నాం. భారతదేశానికి డాటా సెంటర్ హబ్ గా, పంప్ స్టోరేజీ హబ్‌గా తెలంగాణ నిలవనుంది. దేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర దిక్కులకు అనుసంధానమై, దక్షిణాది రాష్ట్రాలకు ముఖ ద్వారంగా ఉన్న తెలంగాణ దేశానికి లాజిస్టిక్ సెంటర్ గా ఉండాలని మేం ఆకాంక్షిస్తున్నాం.

– ఆర్ఆర్ఆర్ వెలుపల నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న గ్రామాలను మార్చాలనుకుంటున్నాం. గ్రామాల్లోనూ అత్యుత్తమ వసతులు కల్పిస్తాం. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా ఇస్తున్నాం. రైతులకు ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా ఇస్తున్నాం భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నాం. పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దేశంలోనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేశాం.

– కేవలం మౌలిక వసతుల వృద్ధితోనే తెలంగాణ రైజింగ్ కాదు రైతులు, మహిళలు, యువత, పిల్లలు, వయోధికుల అందరి విషయంలోనూ మేం దృష్టి పెడుతున్నాం తెలంగాణ రైజింగ్‌లో వారూ భాగమే. రాజీవ్ ఆరోగ్య శ్రీ లో రూ.10 లక్షల మేర హెల్త్ కవరేజీ ఇస్తున్నాం ఆరోగ్య సమస్యలతో తెలంగాణలో ఎవరైనా ఏ ఆసుపత్రికి వెళ్లినా మేం చూసుకుంటున్నాం.

– తెలంగాణలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించాం, అక్కా చెల్లెళ్లకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. ఇళ్లకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఇస్తున్నాం. ప్రతి సంవత్సరం నాలుగు లక్షల ఇళ్లు నిర్మించనున్నాం. 20 లక్షల పేద కుటుంబాలు సొంత ఇళ్ల కల నెరవేరుతుందని హామీ ఇస్తున్నా సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానం దళితులు, ఓబీసీలు, గిరిజనులు, మైనారిటీలకు సామాజిక న్యాయం చేస్తామని రాహుల్ గాంధీ అభయమిచ్చారు. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. జనాభా దామాషా ప్రాతిపదికన మేం వనరులు సమకూర్చుతాం.

– వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మా మాదిగ సోదరసోదరీమణులు పోరాడుతున్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత వర్గీకరణ చేపట్టాలని మేం 2024, ఫిబ్రవరి 4న నిర్ణయం తీసుకున్నాం.. 2025, ఫిబ్రవరి 4న ప్రత్యేక శాసనసభ సమావేశం ఏర్పాటు చేసి దాని అమలుకు తీర్మానం చేశాం. ఫిబ్రవరి 4వ తేదీని ఇక నుంచి తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకోనున్నాం. గ్లోబల్ ఏఐ యూసేజ్ రిపోర్ట్ ప్రకారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో వినియోగంలో మేం ప్రథమ స్థానంలో ఉన్నాం. తలసరి ఆదాయంలోనూ మేం ప్రథమ స్థానంలో ఉన్నాం.

– మా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వకూడదా.? తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ అయితే అది భారతదేశ వృద్ధికి ప్రయోజనం కాదా.? కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు మద్దతుగా నిలవడం లేదు. ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు మద్దతుగా నిలవడం లేదు.

# బీఆర్ఎస్ తో స్నేహం చేయడమే ఆప్ ఓటమికి కారణం: కడియం శ్రీహరి

- కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు
- ఢిల్లీలో ఆప్... కాంగ్రెస్ తో కలిసి పోటీ చేసి ఉంటే తప్పకుండా గెలిచేదని వెల్లడి
- పార్టీ పిరాయింపులపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్ కు లేదని స్పష్టీకరణ

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ లాంటి పార్టీతో స్నేహం చేయడం వల్లే ఢిల్లీలో ఆప్ ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. ఆప్... కాంగ్రెస్ తో కలిసి పోటీ చేసి ఉంటే తప్పకుండా గెలిచేదని అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయకపోగా, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిందని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్ ఎప్పుడో కోల్పోయిందని, ఆ పార్టీ నేతలు ఓసారి గతంలోకి చూసుకుంటే బాగుంటుందని కడియం శ్రీహరి హితవు పలికారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను మంత్రులను చేసింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. అప్పుడుఫిరాయింపులు ప్రోత్సహించి, ఇప్పుడు శుద్ధపూసల్లా మాట్లాడితే సరిపోతుందా? అని విమర్శించారు. మీరు చేస్తే సంసారం... మరొకరు చేస్తే వ్యభిచారమా? అని నిలదీశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ సుప్రీంకోర్టు విచారణలో ఉందని... దీనిపై ఎలాంటి తీర్పు వచ్చిన పాటిస్తానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఉప ఎన్నిక వస్తే ధైర్యంగా ఎదుర్కొంటానని అన్నారు.

# అనంతపురం జిల్లాలో దార్ గ్యాంగ్ కలకలం... ముగ్గురిని అరెస్ట్ చేశామన్న జిల్లా ఎస్పీ

- కొన్నిరోజులుగా అనంతపురం జిల్లాలో దార్ గ్యాంగ్ కదలికలు
- అప్రమత్తమైన పోలీసులు
- అనంతపురంలో గత నెలలో మూడు ఇళ్లలో చోరీ
- నేడు మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఎస్పీ జగదీశ్




అనంతపురం జిల్లాలో గత కొన్ని రోజులుగా దార్ గ్యాంగ్ కలకలం రేగింది. మధ్యప్రదేశ్ కు చెందిన ఈ దార్ గ్యాంగ్ చోరీలు చేయడంలో ఆరితేరింది. అనంతపురం జిల్లాలో ఈ ముఠా సభ్యుల కదలికలు ఉండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పలువురు దార్ ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై జిల్లా ఎస్పీ పి.జగదీశ్ నేడు మీడియా సమావేశం నిర్వహించారు. దార్ గ్యాంగులోని ముగ్గురిని అరెస్ట్ చేశామని, మరో ఇద్దరు పరారయ్యారని వెల్లడించారు. నిందితుల నుంచి రూ.90 లక్షల విలువైన ఆభరణాలు, రూ.19.35 లక్షల నగదు, 3 బైకులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దార్ ముఠా సభ్యులు గత నెలలో అనంతపురంలో మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారని ఎస్పీ వివరించారు. ఈ ముఠాలోని ఒక సభ్యుడిపై ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో ఏకంగా 32 కేసులు ఉన్నాయని వెల్లడించారు.

# అబ్బాయిలూ.. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్'



అందమైన పింక్ గులాబీతో పోలుస్తాం. 'అందాన్నే చూడకండి' అంటూ పింక్‌కి బ్లాక్‌ని జోడించి బ్లాక్‌పింక్ అని తమ బ్యాండ్‌కి పేరు పెట్టుకున్నారు. బ్లాక్‌పింక్ అని కాకుండా, పింక్‌బ్లాక్ అంటే మళ్లీ అది బ్లాక్‌కి పింక్ అందాన్ని అంటు కట్టినట్లు. అందుకే బ్లాక్‌ని ముందుకు తీసుకున్నారు. తెలివైన అమ్మాయిలే.'లవ్‌సిక్ గర్ల్స్' ఐదో ట్రాక్. అమ్మాయిల్ని ప్రేమ సతాయింపులు ఎంత జబ్బున పడేస్తాయో చూడండి. 'ప్రేమ మనల్ని వలపన్ని కిటికీలు లేని గదిలో బంధించింది. ప్రతిసారీ బాధిస్తోంది. గుండెలు పగిలి ఏడ్చేలా చేస్తోంది. చివరికి ఏడుపు కూడా రానంతగా మొద్దుబారుతున్నాం..” అని పాడతారు. 'బెట్ యు వాన్నా', 'క్రేజీ ఓవర్ యు', 'లవ్ టు హేట్ మీ', 'యూ నెవర్ నో' మిగతా నాలుగు ట్రాక్స్. మనసును తాకండి. అందమే అంతా కాదు. అబ్బాయిలూ.. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్'. ఆశల్ని తుంచేయకండి. నవ్వుల్ని ఆర్పేయకండి. అమ్మాయిల్ని.. జబ్బున పడేయకండి. కొత్త కొరియన్ 'పాప్'! గర్ల్ బ్యాండ్ పాడుతోంది. ప్రపంచం ఇష్టంగా వింటోంది. “నీ కళ్ల ముందే కూలిపోతున్నా.. పాతాళంలోకి జారిపోతున్నా.. అయినా రెండు చేతులతో నా ఆశను పట్టుకుని పైకి ఎగబాకుతున్నా.”పాడుతున్నారు 'బ్లాక్‌పింక్' గర్ల్స్. “నన్ను చూడు, నీకు ఏమనిపిస్తోంది?” అని.. కొనసాగింపుగా అడుగుతున్నారు జెన్నీ, జిసూ, లిసా, రోజ్. ఎవరిని అడుగుతున్నారు! ఆడపిల్లకు ఆశలు కల్పించి పారిపోయే మగధీరుడొకడు ఉంటాడు కదా, అతడిని.కొరియన్ గర్ల్ పాప్ బ్యాండ్ 'బ్లాక్‌పింక్' కొత్త ఆల్బమ్ 'ది అల్బమ్' లోని ఎనిమిది పాటల్లో ఒకటైన 'హౌ యు లైక్ దట్' లోని కూలిన ఆశల గీతమిది. అక్టోబర్ 2న ఈ నలుగురమ్మాయిల బ్యాండ్ విడుదల చేసిన 'ది ఆల్బమ్' అక్టోబర్ 26 నాటికి ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల 20 వేల కాపీలకు పైగా అమ్ముడై చరిత్ర సృష్టించింది. దక్షిణ కొరియా అంటే ఇంతవరకు ఆ ఏడుగురు అబ్బాయిల బి.టి.ఎస్. బాయ్ బ్యాండ్ మాత్రమే. వారే పాప్ హీరోలు, వారే పాప్ కింగులు. ఇప్పుడీ గర్ల్ బ్యాండ్ 'బ్లాక్‌పింక్' ధాటికి ఆ ఏడుగురు 2013 నుంచీ నిర్మించుకుంటూ వస్తున్న 'పాప్' లోక దుర్భేద్య మహా సామ్రాజ్యం బీటలు వారబోతున్న దృశ్యం లీలగా ఆవిష్కృతం కాబోతున్నట్లే ఉంది. బ్లాక్‌పింక్ వరుసగా మూడో వారం 'బిల్‌బోర్డ్ 200' లిస్టులో తొలి పదిస్థానాలలో ఉంటూ వస్తోంది! ఆల్బమ్'లోని రెండో ట్రాక్ 'ది ఐస్ క్రీమ్'! 'దాహంగా ఉన్నట్లున్నావు.. కొంచెం దగ్గరకు రా..' అని కోన్‌ల లా మూతిని తెరిచి మూడు నిముషాల మూడు సెకన్లలో



అబ్బాయిల్ని ఫ్రీజ్ చేసేసే బ్లాక్‌పింక్ గర్ల్స్.. మూడో ట్రాక్ 'ప్రెట్టీ శావేజ్'లో 'బాయ్స్.. మేం వైలెంట్‌గానే ఉంటాం. తట్టుకోగలిగితే ఉండండి' అని కొంచెం రూడ్‌గానే చెబుతారు. 'రూడ్ కాదు, అందరికన్నా రూడ్' అని ఇప్పటికే, ఈ నాలుగేళ్లలో ఈ నలుగురు పిల్లలకు పేరొచ్చేసింది! 2016లో ప్రారంభించారు బ్లాక్‌పింక్ పాప్ బ్యాండ్‌ని. ఈ ఎనిమిది ట్రాక్‌లకు ముందు ఐదు సింగిల్స్ ఉన్నాయి. అసలు వాటితోనే వాళ్లేమిటో చూపించారు.ఆ ఎనర్జీని తట్టుకోవాలంటే మళ్లీ వాళ్ల దగ్గరికే వెళ్లాలి 'ది ఐస్ క్రీమ్' కోసం! మొత్తం 174 సౌత్ కొరియన్ గర్ల్ గ్రూప్స్ ఉన్నాయి. వాటిల్లో పది లక్షల ఆల్బమ్ కాపీలు అమ్ముడై రికార్డు నెలకొల్పిన తొలి బ్యాండ్ 'బ్లాక్‌పింక్'! ఏమిటి బ్లాక్‌పింక్ అంటే?! ఈ అమ్మాయిలు కల్పించిన అర్థం.. 'అందమే అంతా కాదు' అని! అమ్మాయిల్ని 'ఎక్కడికెళదామో చెప్పు, అన్నీ సర్దుకుని నేనే నీ దగ్గరకు వచ్చేస్తాను..' (బెట్ యు వాన్నా), 'నువ్వంటే నాకు పిచ్చి. నీ మనసులోనూ నేను ఉన్నానని తెలుసు. అయినా కానీ నువ్వు గీసుకున్న గీతను దాటి రానులే' (క్రేజీ ఓవర్ యు), 'నెగిటివ్ డేస్, నెగిటివ్ నైట్స్.బేబీ యు ఆర్ వేస్టింగ్ ఆల్ యువర్ టైమ్' (లవ్ టు హేట్ మీ), 'నేను ప్రకాశవంతంగా నవ్వుదామని ప్రయత్నించిన రోజు.. చీకటి మరింతగా గాఢమైన నన్ను మింగేయాలని చూస్తుంటుంది ఎందుకనో..' (యూ నెవర్ నో).. అని జెన్నీ, జిసూ, లిసా, రోజ్.. అమ్మాయిలు ఎంతగా ప్రేమిస్తారో, ఆ ప్రేమ వల్ల అంతగా హర్ట్ అవుతూ ఉంటారని 'ది అల్బమ్' ట్రాకులలో పాడతారు. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్' అని చెబుతారు. అందుకే 'బ్లాక్‌పింక్' ఇంతగా హిట్ అయినట్లుంది

# మొలకలు తింటే ఇమ్యునిటీ తొందరగా పెరుగుతుంది

## - కంటి చూపు సమస్యలకూ మంచిదే




రాత్రి నానబెట్టి తెల్లారాక మూట కట్టి ఉంచాలి. రెండో రోజు తెరిచి చూస్తే మొలకలు వస్తాయి. వీటినిద్దున్నే పెసలు, శెనగలు వంటి మొలకెత్తిన గింజలు తినడం వల్ల చాలా ఉపయోగాలున్నాయి. మొలకెత్తిన గింజల్లో ప్రొటీన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, మాంగనీస్, ఫోలేట్, విటమిన్–సి, విటమిన్– కె సరిపడినన్ని ఉంటాయి. మన బాడీకి చాలా అవసరం అయిన యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్ ఉంటాయి.పొద్దున్నే తినడం వల్ల ఎక్కువ ఆకలి వేయదు. దీంతో మధ్యాహ్నం భోజనం తక్కువగా తింటాం. బరువు తగ్గాలనుకున్నవాళ్లకి ఈ మొలకల డైట్ బాగా ఉపయోగ పడుతుంది. డైజేషన్ సమస్యలున్నవాళ్లకిమొలకలు మెడిసిన్‌లా పనిచేస్తాయి. ఇందులో ఇనుము, క్యాల్షియం, జింక్ వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఉండే ఒమెగా–3 ఫ్యాటీ యాసిడ్లు రక్తనాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. డయాబెటిస్ తో బాధపడుతున్న వాళ్లకి మంచి ఫుడ్. మొలకలు రెగ్యులర్ గా తినటం వల్ల మెదడుకు బ్లడ్ సర్క్యులేషన్ సరిగా ఉంటుంది. డిప్రెషన్ లో ఉన్న వాళ్లు మొలకలను రెగ్యులర్ ఫుడ్ మెనులో చేర్చుకుంటే మంచిది.మొలకల్లో ఇమ్యూనిటీ పవర్ ని పెంచే గుణాలున్నాయి, మొలకల్లోని విటమిన్ సి తెల్ల రక్తకణాలను యాక్టివ్ గా చేస్తుంది.విటమిన్ ఎ కంటిచూపును బాగుచేస్తుంది.కంటి సమస్యలకు మొలకలు తింటే దివ్య ఔషధంలా ఉపయోగపడుతుంది.పచ్చిగా తింటే గ్యాస్ ట్రబుల్ వస్తుందని.. తేన్పులు వస్తున్నాయనుకునే వారు మొలకలను ఉడకబెట్టుకుని కొద్ది కొద్దిగా తినడం బెటర్.ఒక్క మాటలో చెప్పాలంటే మటన్..చేపలు తిన్నంత బలం వస్తుంది.

# మీకు తగ్గ బైకేనా?




అందరికీ బండి అవసరమే! కానీ కొనేటప్పుడు కొన్ని విషయాలు పరిగణనలోకి తీసుకోవాలి. కమ్యూటర్ బైక్‌తో లాంగ్‌టూర్‌కి వెళ్లాలంటే కుదురుతుందా? ఆఫ్‌రోడ్డు కోసమే తయారైన వాటిని తారురోడ్డుపై చక్కర్లు కొట్టిస్తే లాభమేంటి? అందుకే.. టూవీలర్ కొనేముందే ఇవి గమనించాలి.

**ఏ రకం?:** కమ్యూటర్లు, క్రూజర్లు, స్పోర్ట్ బైక్‌లు, టూరర్‌లు, స్ట్రీట్ బైక్‌లంటూ విపణిలో రకరకాలైనవి అందుబాటులో ఉన్నాయి. బండి కొనేముందే వాటి పనితీరు ఎలా ఉంటుందో తెలుసుకోవాలి. ఎవరికి ఏవి నప్పుతాయో సమాచారం సేకరించాలి.

**వాడుకునే సమయం:** కొందరు రోజులో ఎక్కువదూరం ప్రయాణిస్తారు. ఇంకొందరు వారానికోసారైనా బండి బయటికి తీయరు. ఇలాంటప్పుడు వాడే సమయానికి అనుగుణంగా ఎంపిక ఉండాలి. అత్యధిక దూరం ప్రయాణించేవారు ఎక్కువ మైలేజీ ఇచ్చే బండికి ఓటేయాలి. తక్కువ తిరిగేవారు మంచి ఫీచర్లు, సౌకర్యాలు చూడాలి. నిర్వహణ ఖర్చులూ లెక్కేయాలి.లి ఇంజిన్ ఏది?: 100సీసీ నుంచి 500సీసీ ద్విచక్రవాహనాలు అందుబాటులో ఉన్నాయి. మంచి పికప్ కావాలంటే ఎక్కువ సీసీవి ఎంచుకోవాలి. మైలేజీ ముఖ్యం అనుకుంటే తక్కువ వాటితో వెళ్లిపోవచ్చు. **శరీరానికి తగ్గట్టు:** ఆరడుగుల ఆజానుబాహుడు వంద సీసీ కమ్యూటర్ బైక్ మీద కూర్చుంటే బాగుండదు. బక్కపల్చని కుర్రాడు భారీ టూవీలర్ నడిపితే నప్పదు. సౌకర్యవంతంగానూ ఉండవు. బండి కొనేటప్పుడు పర్సనాలిటీకి తగ్గవి ఎంచుకోవడం ముఖ్యం. **కొత్తదా, పాతదా?:** ద్విచక్రవాహనం కొనడం ఎవరికైనా మరపురాని విషయమే. కొత్తది కొనాలా? పాతది తీసుకోవాలా? అనేదే మొదటి సందేహం. బ్రాండ్ న్యూ అయితే రైడింగ్ సాఫీగా సాగిపోతుంది. చాలా ప్లస్‌పాయింట్లు ఉంటాయి. ధర కూడా ఎక్కువే. భరించగలిగే స్తోమత లేకపోతే మంచి కండిషన్‌లో ఉన్న పాతది ఎంపిక చేసుకోవాలి.లి సర్వీస్ సంగతి: కొన్ని బ్రాండ్లు స్టైలిష్‌గా ఉంటాయి. రైడింగ్ బాగుంటుంది. సర్వీసింగ్ సెంటర్లు తక్కువ. విడిభాగాలు మార్కెట్లో అంత తేలిగ్గా దొరకవు. వీటినీ పరిగణనలోకి తీసుకోవాలి.

# ఇవి తింటున్నారా? అయితే మీ లివర్ జాగ్రత్త!




'తినేది మీరు.. తాగేది మీరు'.. 'అంత్య నిష్ఠూరం కంటే ఆది నిష్ఠూరం మేలు' ఇవి సామెతలు మాత్రమే కాదు.. అక్షర సత్యాలు. సరైన ఆహార నియమాలు పాటించకపోతే తర్వాత చాలా బాధ పడాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ వంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. కాలేయంలో కొవ్వు శాతం పెరిగిపోవడాన్ని ఫ్యాటీ లివర్ అంటారు. ఫలితంగా కాలేయం పనితీరు మందగిస్తుంది. కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే దీనిని నియంత్రించవచ్చు.



**మద్యం :** ఫ్యాటీ లివర్, కాలేయ సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం మద్యం సేవించడం. ఎక్కువ మోతాదులో మద్యం తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. ఇది తీవ్రమైన దుష్పరిణామాలకు దారితీస్తుంది. మితంగా మద్యం సేవించడం మంచిదేనని కొందరు చెప్పినా, దానికి



దూరంగా ఉండటమే ఉత్తమం.

**తీపి పదార్థాలు :** చక్కెరతో తయారు చేసిన పిండి పదార్థాలను ఎక్కువగా తింటే ఊబకాయం వస్తుంది. అలాగే రక్తంలో చక్కెర శాతం ఎక్కువైతే శరీరం, కాలేయంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. భయంకరమైన దయాబెటిస్ బారిన పడతారు. మీ తీపి కోరికలను పండ్ల రూపంలో ఆస్వాదించండి. చక్కెరతో



తయారు చేసే పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండండి.

**వేయించిన పదార్థాలు :** మసాలాలతో వేయించిన ఆహారంలో కొవ్వు, కేలరీలు అధికంగా ఉంటాయి.



వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. వీటికి ప్రత్యామ్నాయంగా కాల్చిన, ఉడకబెట్టిన ఆహారాన్ని తీసుకోవడం మంచిది.

**ఉప్పు :** ఉప్పును ఎక్కువగా వినియోగిస్తే రక్తపోటు పెరగడంతో పాటు, కాలేయం పనితీరు దెబ్బతింటుంది. రోజుకు 1500 మిల్లీ గ్రాములకు మించి ఉప్పు తీసుకోవడంతో వృద్ధులకు రక్తపోటు, కాలేయం, గుండె సంబంధిత సమస్యలు



ఉత్పన్నమవుతున్నాయి. మొదట్లో ఉప్పును తక్కువగా వాడటం ఇబ్బందికరంగా ఉన్నా.. తరువాత అలవాటైపోతుంది.



**పాలిష్ బియ్యం :** నాణ్యంగా కనపడటానికి చాలామంది వ్యాపారులు ముడి బియ్యాన్ని అనేక సార్లు పాలిష్ చేస్తారు. దీంతో బియ్యంపైన ఉండే ఫైబర్ పోతుంది. ఇటువంటి బియ్యంతో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవడం మంచిది కాదు. ఇది జీర్ణమైనప్పుడు రక్తంలో చక్కెర లవణాలు అమాంతం పెరిగిపోతాయి.

**సోడా, పళ్ల రసాలు :** సోడా, పళ్ల రసాలలో శుద్ధి



చేసిన చక్కెర, ఫ్రక్టోజ్ ఉండవు. ఇవి కాలేయ సంబంధిత వ్యాధులకు కారణమవుతాయి. దీనికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లను తీసుకోవడం మంచిది. అలాగే వంద శాతం పండ్లు, స్వచ్ఛమైన నీటితో తయారు చేసిన రసాలను తీసుకోవచ్చు. నిమ్మరసం ఆరోగ్యానికి మంచిది.

**ఫాస్ట్ ఫుడ్ :** వీటిని త్వరగా తయారు చేసుకోవచ్చు. మరింత రుచిగా కూడా ఉంటాయి. అయినప్పటికీ వీటి కారణంగా శరీరంలో కేలరీలు, కొవ్వు శాతం పెరిగిపోతుంది. గుండె, కాలేయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

# రాజ్మా రైస్



**కావాల్సిన పదార్థాలు :** రాజ్మా గింజలు : ఒక కప్పు, బియ్యం : మూడు కప్పులు, తరిగిన క్యాబేజీ, క్యాప్సికమ్ : ఒక్కో కప్పు చొప్పున, పచ్చి మిర్చి : ఆరు, జీలకర్ర : అర టీ స్పూన్,ఆవాలు : పావు టీ స్పూన్, తరిగిన కొత్తిమీర : అర కప్పు, కరివేపాకు : రెండు రెమ్మలు, నిమ్మరసం : ఒక టీ స్పూన్, నూనె : రెండు టేబుల్ స్పూన్లుపసుపు : చిటికెడు, అజినోమోటో : చిటికెడుఉప్పు : తగినంత తయారు చేసే విధానం: రాజ్మా గింజలను ఒకరోజు ముందుగానే నానబెట్టుకోవాలి. మరుసటి రోజు ఆ గింజలను శుభ్రంగా కడిగి కుక్కర్లో నీళు ,, కొద్దిగా ఉప్పు వేసి ఉడికించుకోవాలి. బియ్యాన్ని కూడా పావుగంట సేపు నానబెట్టుకొని, కొద్దిగా ఉప్పువేసి అన్నం వండుకోవాలి. బియ్యం ఉడుకుతుండగానే పావు టీస్పూన్ నూనె వేస్తే, అన్నం పొడిగా వస్తుంది. ఆ తర్వాత ఒక మందపాటి మూకుడు తీసుకొని, నూనెపోసి వేడి చేసుకోవాలి. అందులో తరిగిన మిర్చి, జీలకర్ర, ఆవాలు, పసుపు, కరివేపాకు, తరిగిన క్యాబేజీ, క్యాప్సికమ్, అజినోమోటో వేసుకొని కాసేపు వేయించాలి. ఆ తర్వాత ఉడకబెట్టిన రాజ్మా గింజలు, కాస్తంత ఉప్పువేసి బాగా కలపాలి. మూకుడుపై మూతపెట్టి, సన్నని మంటమీద నాలుగైదు నిమిషాలపాటు ఉడకనివ్వాలి. ఆ తర్వాత ఉడికించి పెట్టుకున్న అన్నం అందులో వేసి, బాగా కలుపుకోవాలి. చివరగా నిమ్మరసం, కొత్తిమీర వేసి మరోసారి కలుపుకొని దించేయాలి. అంతే, నోరూరించే రాజ్మా రైస్ రెడీ!

# పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలివే..!



హైదరాబాద్ : చిన్నారులకు సహజంగానే రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అందుకనే వారికి త్వరగా వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా ఈ సీజన్‌లో దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. అయితే మన ఇంట్లో ఉండే సహజ సిద్ధమైన పదార్థాలను వారికి రోజూ తినిపిస్తే చాలు.. దాంతో వారి రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయి. మరి ఆ పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!

**1. పెరుగు :** చిన్నారులకు నిత్యం పెరుగును కచ్చితంగా తినిపించాలి. దీంతో వారి శరీరంలో ఉండే చెడు బాక్టీరియా నశిస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. పెరుగులో ఉండే కాల్షియం పిల్లల ఎముకలను దృఢంగా చేస్తుంది.

**2. నిమ్మజాతి పండ్లు :** నిమ్మజాతికి చెందిన నారింజ, బత్తాయి తదితర పండ్లను చిన్నారులకు ఇవ్వడం వల్ల వాటిలో ఉండే విటమిన్ సి పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దగ్గు, జలుబు, జ్వరం వంటి శ్వాసకోశ వ్యాధులను రాకుండా చూస్తుంది.

**3. నట్స్ :** పిల్లలకు రోజూ జీడిపప్పు, బాదం, పిస్తాపప్పు తదితర నట్స్‌ను తినిపించడం వల్ల వాటిలో ఉండే పోషకాలు వారిలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే పిల్లలు బలంగా తయారవుతారు. వారికి సంపూర్ణ పోషణ లభిస్తుంది. అనారోగ్యాలు రాకుండా ఉంటాయి.

**4. క్యారెట్లు :** పిల్లలకు విటమిన్ ఎ, జింక్ సమృద్ధిగా లభించాలంటే వారికి నిత్యం క్యారెట్లను తినిపించాలి. వీటితో కంటి చూపు మెరుగు పడుతుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరిగి ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి.

# రోజ్ వాటర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే..

## ప్రతి రోజూ వాడేస్తారు..!




రోజ్ వాటర్‌లో ఎన్నో ఔషద గుణాలు నిండివున్నాయి.. అందుకే దీనిని ఎక్కువగా చర్మ సంరక్షణకు ఉపయోగిస్తారు. కానీ, మీకు తెలుసా.. ఈ రోజ్ వాటర్ తాగితే కూడా అనేక అనారోగ్య సమస్యలు తగ్గిపోతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవి ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయి. రోజు మనం రోజ్ వాటర్ తాగితే, శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో వివరంగా తెలుసుకుందాం.. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా బలహీనపడుతుంది. మీరు కూడా మీ

రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా బలహీనపడుతుంది. మీరు కూడా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రోజ్ వాటర్ లో శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ లో ఉండే క్రిమినాశక, అనాల్జేసిక్ లక్షణాలు కంటి వ్యాధులను నయం చేస్తుంది. రోజ్ వాటర్ లో



ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ లో ఉండే క్రిమినాశక, అనాల్జేసిక్ లక్షణాలు కంటి వ్యాధులను నయం చేస్తుంది. గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి.

ఈ యాంటీఆక్సిడెంట్లు సంభావ్య లిపిడ్ పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు





రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా

శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని

రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో

సంభావ్య లిపిడ్ పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

## బాదం పప్పుతో ప్రేమను వ్యక్తపరచండి..! ఆరోగ్యాన్ని కాపాడండి..!



ఆరోగ్యానికి బాదం పప్పు కాలిఫోర్నియా బాదం పప్పు పెట్టెతో ఈ రుచికరమైన నట్స్ అవసర మైన పోషకాలతో నిండి ఉన్నాయి. ఇవి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి ఆరోగ్యకరమైన మార్గంగా ఉంటాయి.

### పోషకాలతో నిండిన బాదం

15 ముఖ్యమైన పోషకాలతో నిండి ఉండే కాలిఫోర్నియా బాదంలో సమృద్ధిగా విటమిన్ %జు%, మెగ్నీషియం, డైటరీ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ సహజ వనరులు ఉంటాయి. నట్స్ రాజుగా పిలువబడే బాదం గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు నిర్వహణకు కూడా సహాయపడుతుంది. అంతే కాక రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బాదం ఆరోగ్యకరమైన జీవన విధానంలో సరళమైన, శక్తివంతమైన సాధనంగా నిలుస్తుంది.

### బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్

బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ తన దినచర్యలో బాదం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ తెలిపారు. నాకు ప్రేమను చూపించడం అంటే నా ప్రియమైన వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం. నా కుటుంబం నేను కాలిఫోర్నియా బాదం వంటి సహజమైన ఆహారాలతో సమృద్ధిగా సమతుల్య ఆహారం తీసుకుంటాము. ఈ పోషక దట్టమైన నట్స్ చిన్నప్పటి నుండి నా ఆహారంలో ఒక భాగం. నా కుమార్తె కూడా వాటి నుండి ప్రయోజనం పొందేలా చూసుకుంటాను.

### మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్

మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్ రితికా సమాద్దార్ వాటి పోషక విలువను నొక్కి చెప్పారు. నేను ఎల్లప్పుడూ బాదం వంటి సహజమైన ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చాలని భావిస్తాను. అవి డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్ వంటివి జీవితంలో వ్యాధులను నిర్వహించడానికి సహాయపడతాయి. కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాల రక్తంలో చక్కెర ప్రభావాన్ని బాదం తగ్గిస్తుందని, అదేవిధంగా ఇన్సులిన్ స్థాయిలను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు చూపిస్తున్నాయి.

### ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా

ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా కూడా బాదంను రోజువారీ చిరుతిండిగా సమర్థిస్తున్నారు. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు నిండి ఉన్నాయి. ఇవి శక్తి స్థాయిలను పెంచి కండరాల నిర్వహణకు అవసరమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. ఇవి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఖచ్చితమైన చిరుతిండిగా తీసుకుంటే మంచిది.

### న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్

న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి వాటి బహుముఖ ప్రజ్ఞను హైలైట్ చేస్తుంది. బాదం ఆరోగ్యానికి గొప్ప బహుమతి. ఇవి గుండె ఆరోగ్యాన్ని, బరువు నిర్వహణను, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆహారం మన మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది కాబట్టి.. నేను ఎల్లప్పుడూ బాదంను సమతుల్య భోజన ప్రణాళికలో చేర్చాలని సిఫార్సు చేస్తాను.

### నటి శ్రియా శరణ్

నటి శ్రియా శరణ్ బాదం పట్ల తన ప్రేమను పంచుకుంది. బాదం మంచి ఆరోగ్యానికి చిహ్నం. ఇది నాకు చిరుతిండి. నేను ఎల్లప్పుడూ నాతో ఒక పెట్టెను తీసుకెళ్తాను. శక్తివంతంగా ఉండటానికి, నా బరువును నిర్వహించడానికి బాదంని తింటాను.

### చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్

చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్ వాటి చర్మ సంరక్షణ ప్రయోజనాలను ఎత్తి చూపారు. బాదంలో విటమిన్ %జు%, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి. ఇవి వృద్ధాప్య నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. బాదంను రోజూ తీసుకోవటం వల్ల చర్మ ఆకృతి మెరుగుపరుతుంది. అదేవిధంగా %ఖ౦% నష్టం నుండి రక్షిస్తుంది.

### నటి వాణి భోజన్

దక్షిణ భారత నటి వాణి భోజన్ వేడుకలలో బాదంను ఖచ్చితంగా చేర్చుతానని చెప్పారు. నేను ఆరోగ్యకరమైన ట్రీట్‌లను తయారు చేయడం ద్వారా వాలెంటైన్స్ డేను ప్రత్యేకంగా చేయాలని నమ్ముతున్నాను. బాదం రుచికరమైనది, కరకరలాడేది, దాదాపు దేనితోనైనా బాగా కలిసిపోతుంది. నాకు ఇష్టమైన డెజర్ట్‌లలో ఒకటి చాక్లెట్, బాదం మిల్క్. ఇది రుచికరమైనది, పోషకమైనది కూడా.

ఆయుర్వేద నిపుణుడు మధుమిత కృష్ణన్ వాటి సంపూర్ణ ప్రయోజనాలను వివరిస్తూ ఇలా అన్నారు. ఆయుర్వేదం ఎల్లప్పుడూ మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాదంను వాడాలని చెప్పింది. ఇవి చర్మపు మెరుపును పెంచుతాయి. జీవశక్తిని మెరుగుపరుస్తాయి. ఇవి ఆలోచనాత్మకమైన బహుమతిగా నిలుస్తాయి. న్యూట్రిషనిస్ట్ డాక్టర్ రోహిణి పాటిల్ రోజువారీ ఆహారంలో వాటిని చేర్చడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపారు. నేను ఎల్లప్పుడూ నా క్లయింట్‌లకు బాదం వంటి సహజమైన ఆహారాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచిస్తాను. ICMR-NIN డైటరీ మార్గదర్శకాలు కూడా మంచి ఆరోగ్యం కోసం పోషకమైన రోజువారీ చిరుతిండిగా బాదంను గుర్తించాయి. ఈ వాలెంటైన్స్ డేలో సాధారణ బహుమతులకు మించి.. కాలిఫోర్నియా బాదం యొక్క క్యూరేటెడ్ బాక్స్‌ను ఎంచుకోండి. వాటి సంతృప్తికరమైన కరకరలాడే, సమృద్ధిగా ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు మీ ప్రత్యేకమైన వారికి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి వాటిని అర్థవంతమైన మార్గంగా నిలుపుతాయి.

# పొద్దున్నే ఖాళీ కడుపుతో వీటిని తిన్నారో.. కైలాసానికి టికెట్ కన్ఫార్మ్ అయిపోద్ది!

ఉదయం ఖాళీ కడుపుతో కొన్ని ఆహారాలు తినడం ఆరోగ్యానికి హానికరమని వైద్యులు అంటున్నారు. ఎందుకంటే ఇవి శరీరానికి తీవ్రహాని కలిగిస్తాయి. సాధారణంగా ఉదయం నిద్ర లేవగానే చాలా మందికి టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. ఇది చాలా సాధారణం. కానీ వీటిని ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. టీ, కాఫీలలో టానిన్లు, కెఫిన్ వంటి పదార్థాలు ఉంటాయి. అవి కడుపులో అమ్లాల ఉత్పత్తిని పెంచుతాయి. ఇది వాపు, అల్సర్లు, గ్యాస్ట్రిక్ సమస్యలను కలిగిస్తాయి. కొంతమందికి ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల వికారం, తలనొప్పి వంటి సమస్యలు కూడా వస్తాయి. ఇది టీ లేదా కాఫీ తాగే వారికే కాదు, కొంతమంది ఉదయం నిద్రలేవగానే స్వీట్లు వంటి నూనెతో చేసిన ఆహార పదార్థాలను తీసుకుంటూ ఉంటారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఇలా ఉదయం ఖాళీ కడుపుతో ఎలాంటి ఆహారాలు తినకూడదో? ఆ వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..

### పరగడుపున స్వీట్లు తింటే ఏమవుతుంది?

సాధారణంగా చాక్లెట్, తీపి స్నాక్స్ ఖాళీ కడుపుతో తినకూడదు. వాటిలో చక్కెర అధికంగా ఉంటుంది. ఈ రకమైన పదార్థాల వినియోగం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలలో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణమవుతుంది. దీనివల్ల ఇన్సులిన్ స్థాయిలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ప్రమాదకరం. అంతేకాకుండా, ఖాళీ కడుపుతో చక్కెర తీసుకోవడం వల్ల కూడా బరువు పెరుగుతారు.

### పెరుగు తినడానికి ఉత్తమ సమయం ఏది?

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ ఖాళీ కడుపుతో పెరుగు తినకూడదు. పెరుగులో లాక్టిక్ అమ్లం ఉంటుంది. దీనివల్ల కడుపులో అమ్లాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది కడుపులో మంటను కూడా కలిగిస్తుంది. భోజనం తర్వాత లేదా రాత్రి పడుకునే ముందు పెరుగు తీసుకోవడం మంచిది.సాధారణంగా, ఖాళీ కడుపుతో ట్యాబ్లెట్స్ తీసుకోకూడదు. ఇవి కడుపులోని ఆమ్లంతో కలిసిపోయి కడుపు పొరను దెబ్బతీస్తాయి. దీనివల్ల అల్సర్లు, రక్తస్రావం వంటి సమస్యలు వస్తాయి. డాక్టర్ సూచించినట్లయితే కొన్ని ప్రత్యేక ట్యాబ్లెట్స్ మాత్రమే ఖాళీ కడుపుతో తీసుకోవాలి. కానీ సాధారణంగా ఆహారం తిన్న తర్వాతే ట్యాబ్లెట్స్ తీసుకోవడం మంచిది.

ఖాళీ కడుపుతో అరటిపండ్లు తినకూడదు అరటిపండ్లలో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఉదయం ఖాళీ కడుపుతో అరటిపండ్లు తింటే, రక్తంలో మెగ్నీషియం స్థాయి అకస్మాత్తుగా పెరుగుతుంది. దీని వల్ల గుండె దెబ్బతింటుంది. ఉదయం కాకుండా మధ్యాహ్నం భోజనం తర్వాత లేదా సాయంత్రం వేళ అరటిపండ్లు తినడం మంచిది.

### ఖాళీ కడుపుతో టమోటాలు తినడం మంచిది కాదు

టమోటాలను ఖాళీ కడుపుతో తినకూడదు. వాటిలో టానిక్ ఆమ్లం ఉంటుంది. ఇది కడుపులో స్రవించే ఆమ్లంతో కలిసిపోయి నష్టాన్ని కలిగిస్తుంది. కాబట్టి, వంటల్లో వీటిని ఇతర ఆహారాలతో కలిపి తీసుకోవడం మంచిది.

ఖాళీ కడుపుతో కారంగా ఉండే ఆహారం తినొద్దు ఖాళీ కడుపుతో కారంగా ఉండే ఆహారాలు తినడం వల్ల కడుపులో మంట, అల్సర్లు వస్తాయి. కారంగా ఉండే ఆహారాలలో ఉండే క్యాప్సైసిన్ కడుపు పొరను చికాకుపెడుతుంది. దీనివల్ల కడుపులో నొప్పి, మంట వస్తుంది.

### శీతల పానీయాలు తాగొద్దు

ఖాళీ కడుపుతో కూల్ డ్రింక్స్ తాగడం వల్ల కడుపులో గ్యాస్ సమస్యలు వస్తాయి. సాఫ్ట్ డ్రింక్స్ లో కార్బన్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కడుపులో గ్యాస్ ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల కడుపులో



ఉబ్బరం, నొప్పి వస్తుంది.

ఈ కారణాలన్నింటి దృష్ట్యా ఉదయం వేళ ఆరోగ్యకరమైన ఆహారం తినడం చాలా ముఖ్యం. కాబట్టి ఇడ్లీ, దోస, పొంగల్ వంటి తేలిక పాటి ఆహారాలు తినడం ఆరోగ్యానికి మంచిది.

# నంద్యాలలో ఘనంగా పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవం



**నంద్యాల( ప్రశ్న న్యూస్ )** పి ఆర్ టి యు నంద్యాల జిల్లా శాఖ అధ్వర్యంలో పి ఆర్ టి యు 53వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై. రామపక్కి రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వైష్ణవ.కరుణానిధి మూర్తి ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకొని ఆనందంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ రాజ్ వ్యవస్థలో ఉపాధ్యాయుల కోసం ఉపాధ్యాయుల కోసం స్థాపించిన సంఘం పి ఆర్ టి యు అని అది గతంలో పంచాయితీ రాజ్ ఉపాధ్యాయ సంఘం గా ఆవిర్భవించి అనంతరం అందరూ ఉపాధ్యాయులు మెప్పు పొంది ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ గా రూపాంతరం చెంది, ఉమ్మడి ఆంధ్ర 5 ఎమ్మెల్సీ లను గెలిపించుకున్న మొనగాడు సంఘం గా పిలవబడింది.ఉపాధ్యాయుల కోసం అనేక జీవో లు సాధించి ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే సంఘంగా ఏర్పడి, ముఖ్యంగా పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులకు పెన్షన్, 010 పద్దు కింద నెలవారీ వేతనం, సెలవులు, మహిళలకు 5 ప్రత్యేక సెలవులు, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు గెజిటెడ్ హెూదా, డి డి ఓ అధికారాలు, ఉమ్మడి సర్వీస్ రూల్స్ ద్వారా జేఎల్, ఎంఈఓ, డివైఈవో పదోన్నతులువైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ని పిఆర్టియు సమావేశానికి పిలిచి వారి చేతుల మీదుగా ఉపాధ్యాయుల అప్రెంటిస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్ తో 1.7 లక్షల మంది ఉపాధ్యాయులకు లబ్ధి,నారా చంద్రబాబు నాయుడు ని పి ఆర్ టి యు సమావేశాలకు అతిథిగా పిలిచి మహిళలకు 5 ప్రత్యేక సెలవులు, 398/- స్పెషల్ టీచర్స్ కు నోషనల్ ఇంక్రిమెంట్ కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఉపాధ్యాయులకు అప్రెంటిస్ విధానం రద్దు పి ఆర్ టి యు ద్వారా సాధ్యం అయ్యిందని తెలిపారు. అదేవిధంగా మహిళలకు 180 రోజుల శిశు సంరక్షణ సెలవులు పి ఆర్ టి యు సాధించిన విజయలుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్. చాంద్ భాష, కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎన్ వి.కృష్ణా రెడ్డి, నంద్యాల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్వీ భాస్కర్ రెడ్డి, గౌరవ అధ్యకుడు భార్గవ రామయ్య, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ధనుంజయ, వర్కింగ్ ప్రెసిడెంట్ రవిప్రకాష్, రాష్ట్ర నాయకులు గోపాల్ రెడ్డి, విజయ్ రావు, పి. రాజశేఖర్ రెడ్డి, సయ్యద్ ఇబ్రహీం, రాంపుల్లా రెడ్డి, రవీంద్ర రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నూర్ మొహమ్మద్, కె.హుస్సేన్ సాహెబ్, ఎస్వీ రామిరెడ్డి, రజనీకాంత్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే ఇంట్లో విషాదం



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇంట్లో విషాదం నెలకొంది. ఆయన సోదరుడు బండారి వెంకట్ రెడ్డి సతీమణి పద్మ సాయంత్రం కన్నుమూశారు. రేపు కీసర మండలం చీర్యాల వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

ఉదయం 11 గంటలకు అంతిమయాత్ర సైనిక్ పురి నుంచి మొదలవుతోంది. ఫిబ్రవరి 15న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూతురు వివాహం ఉండడం,బండారి పద్మ మృతి చెందడంతో ఆ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.

# అవార్డు అందుకున్న శ్రీ సాయి రాజేశ్వరి ఎడ్యుకేషన్ అకాడమీ ఫౌండర్ రాజరాజేశ్వరి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ )** సుమిత్ మీడియా ఆధ్వర్యంలో హైదరాబాద్ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ ఆడిటోరియం లో ఆదివారం నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫేర్ అవార్డుల ప్రధానోత్సవం లో శ్రీ సాయి రాజేశ్వరి ఎడ్యుకేషనల్ అకాడమీ ఫౌండర్ రాజరాజేశ్వరి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకోవడంలో తనకు ఎంతో బాధ్యత పెరిగిందని ఎడ్యుకేషన్ పరంగా విద్యార్థులకు మంచి విద్య అందించాలని సమాజంలో ఇంకా చాలామందికి పూర్తిస్థాయిలో విద్య అందడం లేదని అందరికీ విద్య అందించడం కోసం శ్రీ సాయి రాజేశ్వరి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందన్నారు. కనీస విద్యను ప్రతి ఒక్కరు అభ్యసించి సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పోరాటం చేసే విధంగా ప్రతి ఒక్కరిని చైతన్యవంతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. హైదరాబాదులో ఓల్డ్ ఏజ్ హెూమ్స్ లో వృద్ధులకు సహాయం చేయడం, ఒరిస్సా లోని దామన్ జోడి లో అనాధ పిల్లలకు ఉచితంగా విద్యను అందించడం వంటి పలు సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంటి వద్ద ఇరువర్గాల ఘర్షణ .. కాల్పుల కలకలం !



భూ వివాదానికి సంబంధించి హైదరాబాద్ టోలిచౌకీలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ తీవ్ర కలకలం రేపింది. గోల్కొండకు చెందిన షకీల్ శనివారం రాత్రి కొంతమంది వ్యక్తులతో కలిసి టోలిచౌకీలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే అక్తర్ ఇంటికి వెళ్లి గొడవపడినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం తెలియడంతో హుమాయూన్ నగర్ పోలీసు స్టేషన్ అధికారి బాలకృష్ణ సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో కాల్పులు జరిగాయన్న సమాచారంతో అక్తర్ వద్ద ఉన్న లైసెన్సు గల తుపాకీని పోలీసులు తనిఖీ చేశారు. కాల్పులు జరిపినట్లు ఎలాంటి అధారాలు లభించలేదని పోలీస్ అధికారి బాలకృష్ణ తెలిపారు. అయితే ఇరువర్గాల్లో ఎవరూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదని ఆయన చెప్పారు. జరిగిన ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపడతామని, దీనిని సుమోటోగా తీసుకుని ఘర్షణలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. భూ వివాదం నేపథ్యంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# కట్టుకథలు అల్లి తప్పుడు కేసులా.?

- గౌరవనీయ హైకోర్టు ఆదేశాలను కూడా తప్పుదోవ పట్టిస్తూ ప్రచారమా.?
- నాతోపాటు, నా కటుంబసభ్యులపై తప్పుడు కేసులు పెడతారా.. మా మామయ్య మీద మా మరిది మీద కేసులు పెడతారా.?
- నాది పురుషోతమపట్నం అనే సంగతి మర్చిపోవద్దు
- నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలపై కేసులు
- అక్రమ కేసులు, అక్రమ సంపాదనపైనే పుల్లారావు దృష్టి
- నాకంటూ ఒక రోజు వస్తుంది.. ఆ రోజు చర్యకు ప్రతి చర్య కచ్చితంగా ఉంటుంది
- అక్రమ కేసులకు బెదిరేది లేదు
- కార్యకర్తల జోలికి వచ్చే వారిని ఎవరినీ మరిచిపోం
- అక్రమ కేసుల నమోదుపై స్పందించిన మాజీ మంత్రి విడదల రజిని



ఇప్పుడు మీరు మాపై అక్రమ కేసులు పెడతారా..?

**చిలకలూరిపేట (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది ఇష్టం వచ్చినట్లుగా రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ కేసులు పెడుతున్నారు అక్రమ కేసులు పెట్టడం అనేది ఒక ప్రభుత్వ విధానంలాగా కొనసాగుతోంది చిలకలూరిపేట నియోజకవర్గంలో అయితే ఆటవిక, అరాచక పాలన కొనసాగుతోంది స్థానిక ఎమ్మెల్యే అవినీతిలో ఘనాపాటి అయిన ప్రత్తిపాటివ పుల్లారావు తప్పుడు ఫిర్యాదులు ఇప్పించి అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారు ఐదున్నరేళ్ల కిందట అట.. టీడీపీ సామాజిక కార్యకర్త సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టాడట... దానిపై కేసు నమోదైందట.. పోలీసులు వారి ప్రొసీజర్ ఫాలో అయి ఉంటారు...ఇందులో నా ప్రమేయం ఏం ఉంటుంది..? దీనికి, నాకు ఏం సంబంధం ఉంది..?ఇదొక కట్టుకథ..సామాజిక కార్యకర్తతో ఎమ్మెల్యే ఫిర్యాదు ఇప్పిస్తాడు. ఎమ్మెల్యే పుల్లారావే తప్పుడు ఫిర్యాదు ఇప్పించారు అని ప్రజలు అనుకుంటారని మరో కుట్రకు శ్రీకారం చుడతారు.ఇదే ఫిర్యాదుతో హైకోర్టులో పిటిషన్ వేస్తారువీరి ఫిర్యాదుపై గౌరవనీయ హైకోర్టు పోలీసులను కేవలం వివరాలు మాత్రమే కోరింది. వివరాలు కోరుతూ ఫిబ్రవరి రెండో వారానికి హైకోర్టు కేసును వాయిదా వేసింది. కానీ దీన్ని దుష్ప్రచారం చేశారు.గౌరవనీయ హైకోర్టు ఆదేశాలను దుర్వినియోగపరుస్తూ ప్రత్తిపాటి పుల్లారావు తోపాటు కొంతమంది సోషల్ మీడియాలో ప్రచారం చేశారు.కోర్టు ఇచ్చిన ఆదేశాలు ఒకటైతే.. హైకోర్టు కేసులు పెట్టాలని ఆదేశించినట్లుగా తప్పుడు ప్రచారం చేసి, ఆ ప్రచారాన్ని అడ్డంపెట్టుకుని పోలీసులతో నాపై అక్రమ కేసులు పెట్టించారు.ఒక కథ అల్లి అక్రమ కేసులు పెట్టాలనే ప్రయత్నంలో గౌరవనీయ హైకోర్టు ఆదేశాలను కూడా దుర్వినియోగం చేశారు. ఇదంతా ఒక పెద్ద డ్రామా.నాపై కావాలనే ఒక కట్టుకథ అల్లి.. ఆ కథను ఫిర్యాదు రూపంలో పోలీసులకు అందజేసి ఒక తప్పుడు కేసు నాపై పెట్టారు.ఇంతేకాదు.. కరెంటు చార్జీల పెరుగుదలపై రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నిరసనలు చేపట్టింది.రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు జరిగితే.. ఒక్క చిలకలూరిపేటలో మాత్రమే నాతోపాటు మరో 30 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టారు.వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు చిలకలూరిపేటలో బయటకు రాకుడదంటా.. అన్ని గ్రామాల నుంచి వేధింపులు ఉంటున్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారు. అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు. అన్యాయంగా జైళ్లకు పంపుతున్నారు.స్వయంగా మా మామగారిపై కూడా కేసులు పెట్టారు. 80 ఏళ్ల కు పైగా వయసున్న మా మామగారిపై కూడా అక్రమ కేసులు పెట్టారునా మరిది ఫారిన్ సిటిజన్. ఆయన అక్కడ వ్యాపారాలు చేసుకుంటున్నారు. అలాంటి వ్యక్తిపై కూడా ఎమ్మెల్యే పుల్లారావు ఇక్కడ అక్రమ కేసులు పెట్టించారు.నాకేనా కుటుంబం ఉంది... మీకు లేదా కుటుంబం. ఎన్ని రోజులు ఇలా నడుస్తుందని మీరు అనుకుంటున్నారు.ఈ రోజు నాకుటుంబాన్ని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారు. నేను కూడా ఇక్కడ ఐదేళ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశాను. ఇలాంటి అరాచకపాలనకు నేను ఎక్కడా పాల్పడలేదు. మేం ఎవరిపై తప్పుడు కేసులు నమోదుచేయలేదు. అక్రమాలు చేయలేదు. శాంతివాతావరణం చిలకలూరిపేటలో ఉండేలా చేశాం.అందరూ సంతోషంగా ఉండాలని చూశాం. కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉండేలా పనిచేశాను. నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా చిలకలూరిపేటలకు మంచి ఆస్పత్రి వచ్చేలా చేశాను. ఈ రోజు వేలాది మందికి చక్కటి వైద్య సేవలు అందుతున్నాయిచిలకలూరిపేట ప్రజల కల అయిన బైపాస్ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నాం. రైతులకు రావాల్సిన డబ్బులు త్వరగా ఇప్పించి, ప్రభుత్వం నుంచి సపోర్టు ఇచ్చి శరవేగంగా బైపాస్ అందుబాటులోకి వచ్చేలా నిరంతరం పనిచేశా. దాని ఫలితంగా ఈ రోజు ఒక మంచి రోడ్డు అందుబాటులోకి వచ్చింది.అమృత్ పథకం చివరి దశలో ఉంది...

## ఇలా మంచి పనులు చేయడంపై దృష్టి పెట్టండి

ఈ రోజు చిలకలూరిపేట నియోజకవర్గంలో రైతులు పంటలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారు మీ ప్రభుత్వం పుణ్యమా అని నిత్యావసర ధరలు పెరిగి ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారు మీ ప్రభుత్వానికి, మీకు ట్యాక్సులు కట్టలేక వ్యాపారులు ఆవేదనలో ఉన్నారు ఇవేవీ మీకు పట్టవు.

## మీ పూర్తి దృష్టి రెండు అంశాలపైనే

అవి ఏంటంటే.. విడదల రజినిపై, విడదల రజిని కుటుంబసభ్యులపై, వైఎఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టాలి.. అక్రమ అరెస్టులు చేయాలి రెండో అంశం అక్రమ సంపాదన. జేబులు నింపుకోవడం అక్రమ కేసులు, అక్రమ సంపాద. మీ ఫోకస్ అంతా ఈ రెండింటిపైనే ఉంది.ఇందులో కనీసం పది శాతమైన ప్రజల సమస్యలపై దృష్టి పెడితే ఈ నియోజకవర్గం బాగుపడుతుంది కానీ ఇవేవీ మీకు పట్టడం లేదు.

మేం అధికారంలో ఉన్నప్పుడు, నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో నేను చర్యలు తీసుకోవాలనుకుంటే...

2014-2019 మధ్య మీరు చేసిన అక్రమాలు, మీరు చేసిన పాపాలు, మీరు చేసిన స్కామ్‌లు, వీటిని ప్రశ్నించిన జర్నలిస్టుల మర్డర్ల వరకు... వీటిపై మేం అధికారంలో ఉండగా ఒక్కసారి ఆలోచించి ఉంటే పుల్లారావుగారు మీరు ఏమైపోయి ఉండేవారు.

## మా గొంతు నొక్కేస్తారా..?

ఈ రోజు మీరు చేస్తున్నది ఏంటంటే.. ఈ నియోజకవర్గంలో జరగని అసాంఘిక కార్యక్రమాలు ఏమున్నాయి..?పేకాట నడుస్తోంది. గ్రానైట్, గ్రావెల్, సెటిల్ మెంట్లు, అక్రమాలు, అన్యాయాలు, బార్‌షాపులు, బెల్ట్‌షాపులు.. చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి....సూపర్ సిక్స్ హామీలతో ప్రజలు మిమ్మల్ని గెలిపించారు. ఎలా పనిచేస్తారో అని మేం ఎదురుచూస్తున్నాం. క్రమశిక్షణగా ఉన్నాం. చీప్ పాలటిక్స్ మేం చేయట్లేదు మీలా ఎవరినో అడ్డం పెట్టుకుని ఏదో చేస్తామంటే నాకు నవ్వువస్తోంది...ఎందుకో చెప్పనా.. నా రాజకీయ అనుభవం ఏడేళ్లు. నా ఏడేళ్ల రాజకీయ అనుభవం ముందు నీ 25 ఏళ్ల రాజకీయ అనుభవం ఈ రోజుతో తలదించుకుంది అని అనిపిస్తోంది.అక్రమ కేసులు పెడతారా..? భయపెట్టాలని చూస్తారా..? మీరు నన్ను గాని, నా కుటుంబసభ్యులను గాని, మా పార్టీ నాయకులను గాని అక్రమ కేసులు పెట్టి, అక్రమ అరెస్టులు చేస్తే మేం ఎవరం భయపడం. ఇంకా బలంగా ముందుకు వెళతాం ఇంకో నాలుగేళ్లు కదా.. వీలైనంతగా సంపాదించుకుని రాజకీయాల నుంచి రిటైర్ అయిపోదామని అనుకుంటున్నారు.. ఇప్పటి నుంచి మొదలుపెట్టినా ఇంకో 35 నుంచి 40 ఏళ్లపాటు నేను ఇక్కడే రాజకీయాలు చేస్తాను. మీరు ఎక్కడా ఉన్నా.. ఏ ఊర్లో ఉన్నా.. వడ్డీతో సహా మీకు చెల్లిస్తాం.గ్రామాల్లో, వార్డుల్లో కయ్యానికి కాలుదువ్వి.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నవారెవరినీ వదిలిపెట్టం.

## అందరి సంగతి తేలుస్తాం..

అధికారులంటే నాకు ఎంతో గౌరవం ఉంది.

ప్రజలకు మంచి పనులు అధికారులు చేయాలి. ప్రజలకు గుర్తుండేలా పనిచేయాలి. అక్రమాలు, అవినీతి పనులకు మీరు అండగా ఉండొద్దు.కొంతమంది చాలా అత్యుత్సాహానికి పోతూ అక్రమాలు చేయాలని చూస్తున్నారు.అత్యుత్సాహంతో ముందుకు వెళ్లే అధికారులను మరిచిపోం.భవిష్యత్తులో వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయి. మమ్మల్ని తప్పుడు కేసుల్లో ఇరికించి.. ఇబ్బంది పెట్టాలని చూస్తే... చర్యకు అదే స్థాయిలో ప్రతి చర్య ఉంటుందనే న్యూటన్ థర్డ్ లా ను గుర్తుంచుకోండి.మా కంటూ ఒక రోజు వస్తుంది.. మా జగనన్న ప్రభుత్వ ఒక రోజు వస్తుంది. ఆ రోజు మీ సంగతి తేలుస్తాం.

## హమాస్ చెర నుంచి విడుదలైన బాధితుడికి గుండె పగిలే వార్త..

# కంటతడి పెట్టిస్తున్న బాధితుడి పరిస్థితి


- ఎట్టకేలకు భార్యా పిల్లలను కలుసుకోబోతున్నానని సంతోషంతో ఇంటికి చేరుకున్న వైనం
- కుటుంబం మొత్తం చనిపోయిందని తెలిసి కుప్పకూలిన బాధితుడు
- తనను బంధించిన రోజే తన భార్యాపిల్లలను చంపేశారని తెలియడంతో కన్నీరుమున్నీరైన ఇజ్రాయెల్ పౌరుడు



ఉగ్రవాదుల చెరలో చిక్కిన తర్వాత ప్రాణాల మీద ఆశ వదిలేసుకున్నాడు.. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 491 రోజులు దినదిన గండంగా కాలం గడిపాడు. చివరకు ప్రాణాలతో బయటపడ్డాడు. ఎలా ఫీలవుతున్నావంటూ హమాస్ మిలిటెంట్లు అడగగా.. ఎట్టకేలకు భార్యాబిడ్డలను కలుసుకోబోతున్నానని సంతోషం వ్యక్తం చేయడం వీడియోలో కనిపించింది. కానీ, ప్రాణాలు దక్కాయని సంతోషించే లోపే విషాదం పలకరించింది. తనను బంధించిన రోజే తన భార్యా పిల్లలను హమాస్ మిలిటెంట్లు చంపేశారని తెలియడంతో ఆ బాధితుడు గుండెలవిసేలా రోధించాడు. ఇన్ని రోజుల ఎదురుచూపు ఇలా విషాదంగా ముగిసిందని చూపరులు కూడా కంటతడి పెట్టారు. ఇజ్రాయెల్ లో శనివారం ఉదయం ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది.

2023 అక్టోబర్ 7న హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ సరిహద్దుల్లో జరుగుతున్న ఓ పార్టీపై దాడి చేసిన విషయం తెలిసిందే. కాల్పులు జరుపుతూ, బాంబులు విసురుతూ మారణహెూమం సృష్టించారు. వందలాది మందిని పొట్టనబెట్టుకున్నారు. ప్రాణాలు కాపాడుకోవడానికి పారిపోతున్న వారిని వెంటాడి పట్టుకున్న మిలిటెంట్లు.. దాదాపు 200 మందిని బంధీలుగా గాజాకు తరలించారు. ఇందులో ఇజ్రాయెల్ లోని కిబుట్జ్ కు చెందిన ఎలి షరాబీ ఒకరు. మిలిటెంట్ల చెరలో ప్రత్యక్ష నరకం అనుభవిస్తూ సుదీర్ఘ కాలం గడిపిన తర్వాత శనివారం ఎలి షరాబీ విడుదలయ్యారు.శనివారం విడుదల చేసిన ముగ్గురు బంధీలలో షరాబీ ఒకరు.. తిరిగి ఇజ్రాయెల్ గడ్డపై అడుగుపెట్టిన షరాబీ మీడియాతో మాట్లాడుతూ ఎట్టకేలకు భార్యాబిడ్డలను కలుసుకోబోతున్నానని సంతోషం వ్యక్తం చేశాడు. అయితే, ఇంటి దగ్గర అతడి కోసం ఓ దుర్వార్త ఎదురుచూస్తోందని షరాబీ ఊహించలేకపోయాడు. 491 రోజుల తర్వాత కిబుట్జ్ చేరుకున్న షరాబీని చూసి సంతోషం వ్యక్తం చేయాల్సిన గ్రామస్థులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇంటి దగ్గర భార్యాపిల్లలు స్వాగతం పలుకుతారని భావించిన షరాబీ.. అక్టోబర్ 7న జరిగిన మారణహెూమంలో భార్యాపిల్లలను పోగొట్టుకున్నానని తెలిసి కన్నీరుమున్నీరుగా విలపించాడు. షరాబీ భార్య లియాన్నే, కూతుళ్లు నోయా (16), యాహెల్ (13) ముగ్గురూ హమాస్ మిలిటెంట్ల కాల్పుల్లో మరణించారు.

# మహిళతో సహజీవనం... ఆమె కూతుళ్లపై అత్యాచారం..



తెలంగాణలోని సూర్యాపేట జిల్లాలో అమానవీయమైన ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళతో సహజీవనం చేస్తూ ఆమె కూతుళ్లపై అత్యాచారం చేశాడో ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఆరేళ్లుగా సాగిన ఈ దారుణానికి తాజాగా తెరపడింది. రక్తపరీక్షలో ఆ ప్రబుద్ధుడికి హెచ్ఐవీ సోకినట్లు తేలడంతో ఆ బాలికలు ఇద్దరూ తమపై జరుగుతున్న అకృత్యాలను తల్లికి చెప్పారు. దీంతో ముగ్గురూ కలిసి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి స్థానిక హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. భార్య చనిపోవడంతో మరో మహిళతో సహజీవనం చేస్తున్నాడు. సదరు మహిళకు 19, 15 ఏళ్ల వయసున్న ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వారు కూడా తల్లితో పాటే ఉంటున్నారు. ఈ క్రమంలో మహిళతో సహజీవనం చేస్తూ తండ్రి స్థానంలో ఉన్న ఆ ఉపాధ్యాయుడు అత్యంత నీచానికి పాల్పడ్డాడు. తల్లి లేని సమయంలో మైనర్ బాలికలపై అత్యాచారం చేశాడు.తల్లితో చెబితే చంపేస్తానని బెదిరించి, బాలికలపై పదేపదే అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇటీవల ఆ ప్రబుద్ధుడు వైద్య పరీక్షలు చేయించుకోగా హెచ్ఐవీ సోకినట్లు తేలింది. ఈ విషయం తెలిసి బాలికలు ఆందోళన చెంది తల్లికి విషయం చెప్పారు. తమపై జరుగుతున్న ఘోరాన్ని బయటపెట్టారు. ఈ విషయం తెలిసి షాక్ అయిన సదరు మహిళ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు అతడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.



# క్యాఫీస్ క్వీన్ ఈజ్ బ్యాక్..

## గుడ్ న్యూస్ చెప్పిన రష్మిక మందన్నా..

ప్రముఖ నటి రష్మిక మందన్నక్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆమె చేతిలో పలు కీలక ప్రాజెక్టులు న్నాయి. దీంతో నిత్యం షూటింగులు, ప్రయాణాలు అంటూ బిజి బిజీగా గడిపింది. అయితే ఇటీవల ఆమె కాలికి గాయమైంది. జిమ్ లో వ్యాయామం చేస్తుండగా కాలు బెణికింది. దీంతో నడవడానికి కూడా ఇబ్బంది పడిందీ అందాల తార. అయితే ఇప్పుడు రష్మిక మందన్న తన కాలి గాయం నుంచి పూర్తిగా కోలుకున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ విమానాశ్రయంలో ఆమె నడుస్తున్న వీడియో వైరల్‌గా మారింది. ఇందులో రష్మిక ఎలాంటి ఇబ్బంది లేకుండా నడుస్తూ కనిపించడంతో అభిమానులు సంతోషిస్తున్నారు. రష్మిక మందన్న నటించిన ఛావా సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్‌లో పాల్గొంటున్నప్పుడు తన కాలికి గాయం కావడంతో ఆమె చాలా ఇబ్బంది పడింది. అయినప్పటికీ ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి వీల్‌చైర్‌లో వచ్చింది. అప్పట్లో ఆమె పరిస్థితి చూసి అభిమానులు బాధపడ్డారు. అదే సమయంలో సినిమా పట్ల తనకున్న అంకిత భావం, నిబద్ధత ను అందరూ ప్రశంసించారు. అయితే ఇప్పుడు రష్మిక కోలుకుంది. రష్మిక మందన్న కాలికి గాయం కావడంతో చాలా రోజుల పాటు వీల్ చైర్ కే పరిమితమైంది. కానీ ఇప్పుడు ఆమె హైదరాబాద్ విమానాశ్రయంలో ఎలాంటి సహాయం లేకుండా నడుచుకుంటూవెళ్లిపోయింది . 'ఛవా' సినిమా ఫిబ్రవరి 14న విడుదల కానుంది. ఆ సినిమా ప్రమోషన్లలో రష్మిక మందన్న పాల్గొంటుంది. ఈ క్రమంలోనే ఆమె హైదరాబాద్ నుంచి ముంబైకి వెళ్లింది. 'ఛావా' సినిమాలో విక్కీ కౌశల్ సరసన రష్మిక మందన్న నటించింది. చారిత్రక కథాంశంతో రూపొందిన ఈ సినిమా ట్రైలర్ అందరి దృష్టిని ఆకర్షించింది. విక్కీ కౌశల్, రష్మిక మందన్నజోడికి సినిమాపై అంచనాలను పెంచేసింది. దీంతో ఈ సినిమా చూడటానికి అందరూ ఎదురుచూస్తున్నారు. 'పుష్ప 2' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రష్మిక నటిస్తోన్న సినిమా కావడంతో చావా అంచనాలు భారీగా ఉన్నాయి. ట్రైలర్ కి మంచి స్పందన వచ్చింది. ఈ సినిమా కోసం విక్కీ కౌశల్ చాలా కష్టపడ్డాడు.

# వైల్డ్ యానిమల్స్‌తో శారీ బ్యూటీ అరాచకం



ప్రముఖ స్టిల్స్ ఫోటోగ్రాపర్ నవీన్ కళ్యాణ్ భారతీయ సినీ చరిత్ర లో తొలి సారిగా ఓ విప్లవాత్మక ఫోటో సిరీస్ కి శ్రీకారం చుట్టారు. ఆరాధ్య దేవి ప్రదాన పాత్రతో రామ్ గోపాల్ వర్మ నేతృత్వంలో తెరకెక్కిన 'శారీ' చిత్రం త్వరలో విడుదల అవుతున్న విషయం తెలిసిందే! ఆ చిత్ర హీరోయిన్ ఆరాధ్య దేవి తో నవీన్ కళ్యాణ్ 'యానిమల్ ఆరాధ్య' టైటిల్ తో ఫోటో సిరీస్ రూపొందించి సరికొత్త ప్రయోగం చేసాడు. హైదరాబాద్ లోని ఓ పబ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ్ గోపాల్ వర్మ హాజరై ఫోటో సిరీస్ ని ఆవిష్కరించారు.ఈ ఫోటో సిరీస్ లోని అంత్యంత ప్రత్యేకత ఏమిటంటే ఇంతవరకూ భారతీయ సినీ చరిత్ర లో ఇంత వినూత్న తరహా లో ఫోటోలను తీయడం జరగలేదు. అందువల్ల ఇది సమ్ థింగ్ స్పెషల్ ఫోటో సీరిస్ అని ఫోటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్ చెబుతున్నారు. అందమైన ఆరాధ్యదేవిని ఒక వైల్డ్ యానిమల్ తో కంపేర్ చేస్తూ సరికొత్త క్రియేటివిటీ తో, ఆమెలోని అందాన్ని అడివి మృగాలతో మిక్స్ చేసిన హై ఫ్యాషన్ ఫోటో సీరిస్ గా రూపొందించారు. ఈ వైల్డ్ ఫోటోలలో ఆరాధ్యని అడివి జంతువులైన మాకావు , ఇగువానా , కొండచిలువ, నల్ల హంస, ఆస్ట్రిచ్, రేస్ గుర్రంతో కలిసి కళ్యాణ్ ఈ అధ్బుతమైన చిత్రాలను తన కెమెరాలో బందిచారు. ఈ ఫోటో షూట్ కు ప్రణతి వర్మ కాస్టూమ్ డిజైనర్ గా వ్యవహరించారు. చూపు మరల్చనీయకుండా చేసే ఈ ఫోటో సీరిస్ స్వేచ్ఛకు, నిర్భయానికీ ప్రతీకగా ఉన్నాయి. ఆవిష్కరణ తరువాత దర్శక నిర్మాత రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ .. "అడవి మృగలంటేనే అందరు భయపడతారు.. ఎందుకంటే అవి మనల్ని ఏం చేస్తాయన్నది మనం ఊహించలేము. అలాంటిది మా హీరోయిన్ ఆరాధ్య ఎంతో ధైర్యంగా వాటిని కలుపుగోలుగా మచ్చిక చేసుకుని ఈ ఫోటో సిరీస్ చేసింది. ఇలా అడివి జంతువులతో ఒక అమ్మాయి ఫోటో షూట్ చేయడం సమ్ థింగ్ స్పెషల్ భారతీయ సినీ చరిత్ర లో ఇంత వినూత్న తరహా లో చిత్రీకరించిన ఫోటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్ ను అభినందిస్తున్నాను. ఇక ఆరాధ్య దేవి గురించి చెప్పాలంటే కేరళకు చెందిన అమ్మాయి – ఇంతకు ముందు శ్రీలక్ష్మి అనే పేరుతో సాగింది. ఆరాధ్యను ఓ ఇన్ స్టా రీల్ లో తొలుత శారీలో చూశాను. ఆ తరువాత ఈ అమ్మాయి సైకలాజికల్ థ్రిల్లర్ కథ 'శారీ' చిత్రం లో కథానాయకి గా సరిపోతుందని సినిమా పూర్తి చేశాం. ఈ నెల 28న విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి. అప్పుడు ఆ శారీ లో వున్నాఅమ్మాయి ఈ విధంగా చుడోచ్చునేది నవీన్ కళ్యాణ్ మదిలో మెదిలిన ఆలోచన. ఈ క్రెడిట్ అంతా అతనిదే!" అన్నారు. గ్రాఫర్ నవీన్ కళ్యాణ్ మాట్లాడుతూ – "నేను ఆర్జీవీ సర్ వద్ద పదేళ్లుగా వర్క్ చేస్తున్నాను. ఫస్ట్ నుండి కూడా నన్ను సర్ బాగా సపోర్ట్ చేస్తున్నారు. అయితే ఓ రోజు నన్ను ఆఫీస్ కి పిలిపించి శారీ చిత్రంలోని ఓ పాటను చూపించారు. పాటలు







చాల

బాగున్నాయి.

ఆరాధ్య ఆ పాటల్లో చాలా అందంగా హుందాగా కనిపించింది. అయితే ఆరధ్యను ప్రత్యేకంగా ఓ ఫోటో షూట్ చేద్దామని అడిగాను.

దానికి ఆర్జీవి సర్ ఎప్పుడూ రెగ్యులర్ గా వుండే ఫోటోలు కాదు ఏదైనా డిఫరెంట్ చెయ్యి అన్నారు. అప్పుడు వైల్డ్ యనిమల్స్ తో ఓ ఫోటో షూట్ చేద్దామని అనుకుంటున్నానని చెప్పా! మరి నీ ఓకేనా అంటే అవి వైల్డ్ యనిమల్స్ కదా మైంటైన్ చేయగలవా అన్నారు. సరే అనుకోని వాటితో షూటింగ్ చేశాము. నాకైతే కెమెరా తో పని కాని ఆ పాము, ఇగువాన వంటి ఒళ్ళు జలదరించే వాటితో ఆరాధ్య ఎంతో ఫ్రెండ్లీ గా ఫోటో షూట్ కి సహకరించింది." అన్నారు.

# లేహంగాలో బేబమ్మ సోయగం



## తండేల్.. ఓ అద్భుతమన్న దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావు

నాగ చైతన్య కొత్త సినిమా 'తండేల్' అద్భుతంగా ఉందని దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావు ప్రశంసించారు. చాలా రోజుల తర్వాత అద్భుతమైన ప్రేమకథ చూశానని ప్రశంసలు కురిపించారు. 'చాలా రోజులకు తండేల్ వంటి అద్భుతమైన ప్రేమకథ చూశా. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీ పడి నటించారు. కథ.. దాని నేపథ్యం సాహసోపేతమే. షాట్ మేకింగ్‌పై దర్శకుడి శ్రద్ధ బాగుంది. గీతా ఆర్ట్స్‌కు అభినందనలు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది ఒక దర్శకుడి సినిమా..!' అంటూ ట్వీట్ చేశారు. రాఘవేంద్రరావు ప్రశంసలపై చైతూ స్పందిస్తూ.. 'మీ నుంచి ప్రశంసలు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. థాంక్యూ సో మచ్ సర్' అంటూ రీట్వీట్ చేశారు. రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందించిన 'తండేల్' సినిమాతో చాలా రోజులకు నాగ చైతన్య హిట్ కొట్టిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని స్వయంగా చైతూనే వెల్లడించారు. హిట్ అనే మాట విని చాలా రోజులు అవుతోందని మీడియా ముందు వ్యాఖ్యానించారు. తండేల్ కథ విషయానికి వస్తే.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లి పాకిస్థాన్ నేవీకి చిక్కుతారు. ఆపై రెండేళ్ల పాటు పాక్ జైలులో శిక్ష అనుభవించడం, ఈ సందర్భంగా ఆయా మత్స్యకారుల కుటుంబాలలో చోటుచేసుకునే సంఘటనల ఆధారంగా కథ సాగుతుంది. తోటి మత్స్యకారులను ముందుండి నడిపించే తండేల్ గా రాజు పాత్రలో నాగ చైతన్య అద్భుతంగా నటించారు. రాజు ప్రేయసి సత్య పాత్రలో సాయి పల్లవి జీవించారు. కొన్ని సన్నివేశాలలో థియేటర్లలోని ప్రేక్షకులు కన్నీరు పెట్టుకున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కూలీలైన్ కు చెందిన వ్యాపారస్తులు ఆకుల కృష్ణ ఉమాదేవి దంపతుల కుమారుడు ఆకుల అఖిల్-మహాలక్ష్మి వివాహ వేడుకలకు హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో జర్నలిస్ట్ అఫ్జల్ పఠాన్, ఆకుల నిఖిల్, బోనగిరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని నిత్యం చైతన్యవంతం చేయాలి



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) సమాజాన్ని చైతన్యవంతం చేసే బాధ్యతను స్వచ్ఛంద సంస్థలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన బ్రోచర్ ను తన క్యాంపు ఆఫీస్ లో ఆవిష్కరించి మాట్లాడినారు. 10 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో జీవితాల్లో స్వచ్ఛందంగా వెలుగులు నింపడం అభినందనీయం అని అన్నారు. హెల్పింగ్ హార్ట్స్ తమ సేవలను ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరుపున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నం చందర్, హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ దాసరి తిరుమల, మాజీ కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్, చిలుక రమేష్ పాల్గొన్నారు.

## ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిని కలిసిన ఖాయామ్



నాచారం (ప్రశ్న న్యూస్ ) కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు ఎస్కే ఖయామ్ . ఈ కార్యక్రమంలో ఉప్పల్ యూత్ నాయకుడు నెమలి కొండ సునీల్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కప్పర సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని నుండి అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్న కాసు ఓదెలు, కాసు రాజుపై కేసు నమోదు చేసిన మంథని ఎస్ఐ.



మంథని ( ప్రశ్న న్యూస్)మంథని నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఇలాంటి అక్రమ బియ్యం దందలు జోరుగా జరుగుతున్నాయి అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్న దొంగలను కట్టడి చేసే అధికారులే కరువైనారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు మంథని పోలీస్ సివిల్ సప్లయర్ ఇన్స్పెక్టర్ మంథని నాగారం గ్రామ శివారు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్నటువంటి ఆటో ట్రాలీ ఏ పి పి ఈ నంబర్. ఏపీ 20 వై సెవెన్ సిక్స్ ఫైవ్ నైన్. ఆపి తనిఖీ చేయగా అందులో ప్రజా పంపిణీ బియ్యం 20 ప్లాస్టిక్ సంచులలోఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారు. ఇట్టి బియ్యం గురించి డ్రైవర్ను అడగగా తన పేరు కుర్ర సమ్మయ్య, బుచ్చయ్య లైన్ గడ్డ మంథని అని తెలిపి తను ఆటో నడపడానికి డ్రైవర్ గా వచ్చినట్లు తెలియజేసినారు తాను కాసు ఓదెలు వారి కుమారుడైన కాసు రాజు గ్రామం బిట్టుపల్లి అని చెప్పిన విధంగా వీరు బెల్టు షాపును కూడా బిట్టు పెల్లిలో నడుపుతుంటారు ఈ బియ్యం దందా కూడా నడపడం వీళ్లకు సర్వసాధారణం అయిపోయింది కనీసం పోలీసు వాళ్ళయినా దృష్టి పెట్టి ఇటువంటి దొంగ మాఫియాలను ఇలాంటి పనులు చేయకుండా కేసులు బనాయించి జైల్లో పెట్టాలని ప్రజలు రకరకాలుగా కోరుకుంటున్నారు. తక్కువ లాభానికి కొని పేద ప్రజల నోట్లో మట్టి కొట్టి ఎక్కువ లాభాలు ఆశించి. మహారాష్ట్రలోని సిరివంచకు తరలిస్తున్నట్లు సమాచారం ఇటువంటి బియ్యం కేటుగాళ్లకు తగిన బుద్ధి చెప్పాలని సివిల్ సప్లై అధికారులకు కలెక్టర్కు ప్రజలు విన్నవించుకుంటున్నారు ఇట్టి రేషన్ బియ్యం శ్రీపాద కాలనీ నుండి మంథని మండలంలోని మారుమూల పల్లెల నుండి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు. ఇకనుండి అయినా అధికారులు ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు మరి బియ్యం దొంగలపై పోలీసులు ఎలాంటి కేసులు పెడతారో ఏం జరుగుతుందో వేచి చూడాలి.

## ఫెలినా అవార్డు అందుకున్న ప్రియాంక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ )** సుమిత్ మీడియా ఆధ్వర్యంలో హైదరాబాద్ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ ఆడిటోరియం లో ఆదివారం నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫేర్ అవార్డుల ప్రధానోత్సవం లో ఫెలినా పెగ్మెంట్ అవార్డును మిసెస్ తెలంగాణ అవార్డు గ్రహీత ప్రియాంక శ్రీవత్స అందుకున్నారు. సందర్భంగా ఈ ప్రియాంక మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకోవడంలో తనకు ఎంతో సంతోషం కలిగిందని గతంలో మిసెస్ తెలంగాణ అవార్డు రావడం ప్రస్తుతం ఫెలిన అందుకోవడం సంతోషంతో పాటు బాధ్యత పెరిగిందన్నారు సమాజం పట్ల మరింత సేవ చేయడంతో పాటు పలు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని చూస్తున్నానని తెలిపారు.

# నైస్ గా సైన్స్ పై అవగాహన

# వాణీ విద్యార్థులు: శ్రీ గణేష్

- మట్టిలో మాణిక్యాలు, విద్యార్థులు సరస్వతి కుసుమాలు
- "4"దశాబ్దాల్లో ఎంతో మంది మేధావులను సమాజానికి పరిచయం చేసిన "వాణీ కాన్వెంట్ హై స్కూల్
- విద్యార్థులకు విద్యతోపాటు సృజనాత్మకత కూడా ఎంతో అవసరం ఎమ్మెల్యే
- ఇప్పటి పిల్లలు రేపటి సైంటిస్టులు,మేకింగ్ ఇండియాలో తెలంగాణ కీలక కావాలి
- సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్







**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం జంటనగరాల్లో కీలకం.ఎందుకంటే "ఎస్సీ నియోజకవర్గం"ఇక్కడ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో క్రిడ కారులు ఉన్నారు.సైన్స్ విజ్ఞాన శాస్త్ర మేధావులు కంటోన్మెంట్ లో కూడా ఉన్నారని ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు.అలాగే సాధారణ వ్యక్తిగా ఉన్న నేను, నాలో ఓ సేవకుడు ఉన్నాడని నా తల్లిదండ్రులు చెప్పేదాకా నాకు తెలియదు,నా కుటుంబ సభ్యులు ఇచ్చిన బలమే నా ఊపిరి.అదే " శ్రీ గణేష్ ఫౌండేషన్"ద్వారా గత పదిహేను ఏళ్ళుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు నియోజకవర్గం ఓటర్ల గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించారు.ఉదాహరణకు "శ్రీ గణేష్ ఫౌండేషన్ "ద్వారా "వాణి కాన్వెంట్ హై స్కూల్ "లో గత ఏడాది ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశాను, అప్పుడు ఫౌండేషన్ తరఫున పాల్గొంటే, ఇప్పుడు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా పాల్గొన్నాను.నిజంగా నా జీవితంలో మరిచిపోలేని అనుభూతి అంటూ ఆనందంగా అందరితో పంచుకున్న శ్రీ గణేష్.న్యూ బోయిన్ పల్లి సీతారాంపురం లోని వాణి కాన్వెంట్,లిటిల్ లిల్లీ స్కూల్లో పాఠశాల యాజమాన్యం నిన్న ఆదివారం సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్.ఈ సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను చూసి పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తున్న ఉపాధ్యాయులకు నా మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సృజనాత్మకత కూడా పెంపొందించుకునేలా కృషి చేయాలని,దానికి ఉపాధ్యాయులు సహకరించాలని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, ఇటువంటి సైన్స్ ఫెయిర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు విజ్ఞానం అందేలా కృషి చేస్తున్న పాఠశాలల యాజమాన్యాన్ని అభినందిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ మంజులా వాణి, బిఆరెఎస్ సీనియర్ నాయకుడు, ఆరో వార్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, బోయిన్ పల్లి మార్కెట్ సభ్యులు శరత్, డిసి ప్రభాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కంటోన్మెంట్ వార్డ్ రెండులోని అర్జున్ నగర్ లోని దర్గాను ఎమ్మెల్యే శ్రీగణేష్ సందర్శించుకుని ప్రార్ధనలో పాలుపంచుకున్నారు. గతంలో దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే ఎంతో పవిత్రత, మహత్యం ఉన్న దర్గా శిథిలావస్థలో ఉండటం చూసి చలించి పోయారు.ఆయన తన సొంత నిధులతో దర్గాను పునర్నిర్మిస్తున్నారు. ఎమ్మెల్యే దర్గాను దర్శించుకోవడం,దర్గా పునర్నిర్మించడం చాలా ఆనందకరమని స్థానిక ముస్లింలు(మైనారిటీలు) సంతోషం వ్యక్తం చేశారు. ఓల్డ్ వాసవి నగర్ లో శ్రీ నర్సింహులు ,శ్రీమతి పుష్పలత దంపతులు సీతారామ సేవా సమితి పేరుతో ప్రతి నెలా ద్వాదశి రోజున చేస్తున్న అన్న ప్రసాద కార్యక్రమానికి ఏడాది పూర్తయిన సందర్భంగా నిన్న ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు.నర్సింహులు , పుష్పలత దంపతులు చేస్తున్న సేవను ఎమ్మెల్యే అభినందించారు.

**ఎన్నిక సందర్భంగా:** రసూల్ పుర,బేగంపేట పద్మశాలి సంఘానికి డా.దొంత ప్రభాకర్ నూతన అధ్యక్షులుగా ఎన్నికయిన సందర్భంగా వారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్ వారిని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గా గెలవడంలో ప్రభాకర్ పాత్ర కూడా ఉందని,పద్మశాలిలకు ఎలాంటి సమస్య ఉన్నా తాను అన్ని వేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు.అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నార్తులకు భోజనం అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు అఖిల భారత మార్కండేయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బింగి బిక్షపతి,పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రుల నీరాజనం

- మద్దతు ప్రకటించిన ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్
- హుజూరాబాద్, జమ్మికుంట, సిద్దిపేటలో ఆత్మీయ సమ్మేళనాలు.



సిద్దిపేట ( ప్రశ్న న్యూస్) కరీంనగర్ నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు నీరాజనం పట్టారు. ఆదివారం ఆయన హుజూరాబాద్, జమ్మికుంట, సిద్దిపేటలో నిర్వమించిన ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు.ఈ సమ్మేళనాల్లో ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో ఎక్కడ లేని ఎలక్షన్లు చూసిన,బై ఎలక్షన్లను బైపాస్ సర్జరీ చేసిన పట్టభద్రులు ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా ఒక ఓటుకు పదివేల చొప్పున మిమ్మల్ని ప్రలోభలకు గురిచేసినప్పటికి అప్పుడున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పిన నేపధ్యం జమ్మికుంట, హుజూరాబాద్ ప్రాంతావాసులకు ఉంది. ఇప్పుడు కూడ మీ తీర్పు అదే రూపంలో, అదే కోణంలో పునరావృతం కావాలన్నారు. పట్టభద్రులకు అనేక సమస్యలున్నాయి. విద్యావ్యాపారం చేసే వారికి పట్టభద్రుల సమస్యలపై ఎలాంటి అవగాహన లేదు. తమ విద్యావ్యాపారాన్ని పెంచుకోవడానికి, పేద, మధ్యతరగతి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేసి సంపాధించిన ఆస్తులను కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రుల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తన విద్యాసంస్థలో పని చేస్తున్న వారికి తక్కువ జీతాలు ఇస్తు వారి పొట్టలు కొడుతూ వెట్టిచాకిరి చేయించుకున్న వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రులు, నిరుద్యోగుల గురించి, వారి సమస్యల గురించి మాట్లాడడాన్ని ఆయన ఎద్దేవా చేసారు.విద్యారంగ ప్రొఫెసర్గా పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉండి వారి సమస్యల పరిష్కరానికి ప్రశ్నించే గొంతుకగా మారి ఈ ఎన్నికల బరిలో నిలిచిన తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. మీరు ఉన్నరనే భరోసాతో తన 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాన ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచాన్నారు, యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు.దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా విద్యా వ్యాపారంలో కోట్లాది రూపాయలు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు నిరుద్యోగులు, పట్టభద్రుల గురించి మాట్లాడుతున్నరని వారి కపట మాటాలు నమ్మిమోసపోవద్దాన్నారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తాను రాజకీయాల్లో నూతన ఉరవడి సృష్టించేందుకు, ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు ప్రసన్న హరికృష్ణ వెల్లడించారు. మీ వాడిగా, మీ గొంతుకగా, మీ సమస్యలను పరిష్కరానికి నిత్యం పోరాటం చేయడానికే ముందుకు వచ్చిన తనను మీలో ఒక్కడిగా ఆదరిస్తునందుకు సర్వదా రుణపడి ఉంటాన్నారు.మీ సమస్యల పరిష్కరానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని, మీ సమస్యలను పరిష్కరింపచేస్తు పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిత్యపోరాటం చేసే తనను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి ఆదరించాలని కోరారు.ఈ సమ్మేళానాల్లో హుజూరాబాద్ , జమ్మికుంట మరియు సిద్ధిపేట స్థానిక పట్టభద్రులు , హరికృష్ణ టీమ్ సభ్యులు, నిరుద్యోగులు, భారీ సంఖ్యలో పాల్గోని ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించారు.

## అప్పుల బాధలు తట్టుకోలేక కౌలు రైతు ఆత్మహత్య



**పాములపాడు (ప్రశ్న న్యూస్ )** కౌలు రైతు గొల్ల శివప్రసాద్ అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆయన భౌతిక గాయాన్ని ఆదివారం అఖిలభారత రైతుకూలీ సంఘం బృందం పరిశీలించి ఆయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది. ఈ బృందంలో అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.నరసింహులు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు బి.ఆనంద్ కే.శంకరయ్య పాల్గొన్నారు. వై. నరసింహులు మాట్లాడుతూ కౌలు రైతు గొల్ల శివప్రసాద్ ఐదు సంవత్సరాల నుండి పంట భూములను కౌలుకు తీసుకొని సాగు చేస్తూ ఉన్నాడు అతివృష్టి అనావృష్టి కల్తి మందులు కల్తీ విత్తనాలు కల్తీ ఎరువుల వల్ల ఆరకొరగా పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక చేసిన 30 లక్షల రూపాయలు అప్పు తీర్చలేక ఆత్మాభిమానం చంపుకోలేక మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యకు పాల్పడి నాడు కుటుంబ యజమాని మరణించినందువలన భార్య రామలక్ష్మమ్మ కుమారులు విష్ణు వంశీ ఎలా బ్రతకాలని కృంగిపోతున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అప్పుల బాధతో ఆత్మహత్యకు గురైన కౌ లు రైతు గొల్ల శివప్రసాద్ కుటుంబానికి 30 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బి.పెద్దరామయ్య జి.రవికుమార్ మా భాష శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ సందర్భంగా జిఎంసి పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్ రద్దు

### కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు (ప్రశ్న న్యూస్ )** ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికకు సంబంధించి జనవరి 29 వ తేది నుండే ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జిఎంసిలో ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్) కార్యక్రమాలను రద్దు చేయడం జరిగిందని, కోడ్ ముగిసిన అనంతరం యధావిధిగా జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్ రద్దు అంశాన్నిగమనించి సహకరించాలని, తమ స్థానిక సమస్యల ఫిర్యాదులను జిఎంసి కాల్ సెంటర్ 0863-2345103, 104 కి కాల్ చేయవచ్చని తెలిపారు.

# అడ్డదారులు చెక్ పెట్టేల డ్రైవింగ్ టెస్ట్ లు

## - త్వరలో 21 ప్రాంతాల్లో ఆటోమేటెడ్ ట్రాకులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** డ్రైవింగ్ లైసెన్సుల జారీలో దేశ వ్యాప్తంగా అక్రమాలు జరుగుతున్నాయి. రోడ్డు నిబంధనలు తెలియనివారు, వాహనాలు నవడపడం రానివారు కూడా డ్రైవింగ్ లైసెన్సులను అడ్డదారిలో పొందుతున్నారు. ఇక రవాణా అధికారులు కూడా అక్రమాలకు మరిగి ఇష్టానుసారంగా ఎలాంటి డ్రైవింగ్ టెస్టు నిర్వహించకుండానే లైసెన్స్ జారీ చేస్తున్నారు. ఇది చాలా ప్రమాదకరం. రోడ్డు ప్రమాదాలు జరుగడంతోపాటు అనేక మంది ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమస్యకు చెక్ పెట్టేంకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. లైసెన్స్‌ల జారీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని నిర్ణయించింది. అందుకు రాష్ట్రంలో తొలి దశలో 21 ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లను నిర్మించాలని నిర్ణయించింది. ఇవి అందుబాటులోకి వచ్చాక డ్రైవింగ్ లైసెన్స్ జారీలో మనవ ప్రమేయం ఉండదు. పరీక్షకు హాజరైన వ్యక్తికి లైసెన్స్ ఇవ్వాలా, వద్దా అన్నది సాఫ్ట్‌వేర్ నిర్ణయిస్తుంది.



### - ప్రస్తుతం మాన్యువల్‌గా..

ఇక ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మాన్యువల్‌గా డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేస్తున్నారు. ఇందులో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లదే కీలక పాత్ర. ఇకపై వారి అవసరం ఉండదు. టెక్నాలజీ సాయంతో డ్రైవింగ్ లైసెన్స్‌లు జారీ చేస్తారు. అందుకు అనుగుణంగా ఆటోమేటెడ్ డ్రైవింగ్ ట్రాక్‌లను సిద్ధం చేస్తున్నారు. టెస్టుకు వచ్చే వాహనదారులు డ్రైవింగ్‌ను పరిశీలించడానికి ట్రాక్ కెమెరాలు బిగిస్తారు. నిర్ణీత సమయంలో పరీక్ష పూర్తయిందా, రెడ్ సిగ్నల్ దగ్గర ఆగారా దాటేసి వెళ్లారా ఇలా ప్రతీ అంశం చిత్రీకరిస్తాయి. ట్రాక్‌లో వాహనం సరిగా నడిపారా లేదా అనేది కూడా టెక్నాలజీ ఆధారంగా పక్కాగా నమోదు చేస్తారు. డ్రైవింగ్ టెస్టకు దరఖాస్తుదారే హాజరయ్యాడా ఇతరులు వచ్చారా అన్న అంశాన్ని కూడా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా గుర్తిస్తారు.

### - త్వరలో ట్రాక్‌ల నిర్మాణం..

రాష్ట్రంలో తొలిదశలో ఆదిలాబాద్, నిర్మాల్, నిజాబాబాద్, కరీంనగర్, సంగారెడ్డి, సిద్దిపేట, ఖమ్మం, నల్గొండ, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రాలతోపాటు కొండాపూర్, మేడ్‌చల్, ఇబ్రహీంపట్నం, ఉప్పల్, పరిగి, మలక్‌పేట్, నాగోల్, జహీరాబాద్, పెబ్బేరులో ఆటోమేటెడ్ ట్రాక్‌లు నిర్మిస్తారు. ఈ మేరకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల ఆ ఆశాఖ ప్రత్యేక ప్రధానార్యదర్శి వికాస్‌రాజ్, అధికారులతో నిర్వహించి సమీక్షలో చర్చించారు. వాటితో వచ్చే ఫలితాలను సమీక్షించుకుని మిగిలిన ప్రాంతాలకు విస్తరించనున్నట్లు సమాచారం. ఇక ఒక్కో ట్రాక్ నిర్మాణానికి త్రీ నుంచి 4 ఎకరాల భూమి అవసరమని అంచనా వేశారు. భూసేకరణ తర్వాత టెండర్లు పిలవాలని నిర్ణయించారు.

### - ఈ రాష్ట్రాల్లో ఇప్పటికే..

ఆటోమేటెడ్ ట్రాక్‌లు ఇప్పటికే దేశంలోని ఢిల్లీ, ఒడిశా, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లో ఆధునిక విధానంతో టూ, త్రీ, ఫోర్ వీలర్ సహా హెవీ డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేస్తున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే మరో ఏడాదిలో తెలంగాణలో కూడా ఆధునిక టెక్నాలజీతో డ్రైవింగ్ లైసెన్స్‌లు జారీ చేస్తారు.

### ఈ ఆటోమేటెడ్ ట్రాక్ వ్యవస్థలు దిగువ అంశాలతో ఉంటుంది:

**1 సెన్సర్లను ఉపయోగించి ట్రాక్ గుర్తింపు:** ట్రాక్ పరిధిలోని వివిధ మార్గాలను, సంక్లిష్టతలను సెన్సర్లు ఆధారంగా గుర్తించి, డ్రైవింగ్ భద్రతను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.
**2 సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్ వాడకం:** ట్రాక్ వ్యవస్థ పర్యవేక్షణ కోసం కంప్యూటర్ ఆధారిత సాఫ్ట్‌వేర్ వాడుతుంది. ఈ సిస్టమ్ డ్రైవర్ యొక్క రియల్‌టైం పనితీరు, ప్రమాదాల నుంచి నివారించడానికి టెక్నాలజీని ఉపయోగిస్తుంది.
**3 వేగం, మూలాలు, మరియు మార్గం పరీక్ష:** డ్రైవర్ గమనిస్తే ఏవైనా పొరపాట్లు జరగడం, వేగ పరిమితి అతి సాధనాలపై ప్రయోగాలు నిర్వహించడం తదితర అంశాలపై దష్టి పెడుతుంది.
**3 మాన్యువల్ మరియు ఆటోమేటెడ్ ప్రదర్శనల మధ్య తేడా:** కొంతవరకు ఆటోమేటెడ్ ట్రాక్‌లు మనుష్యుల పనితీరు, శక్తిని పర్యవేక్షించడంలో ఉపయోగపడతాయి.
అలాగే, సాఫ్ట్‌వేర్‌కు ఆధారంగా ఆటోమేటెడ్ గమనాలు కూడా ఉంటాయి.

### - ప్రధాన ప్రయోజనాలు:

**1 అనుభవం లేకుండా ట్రైనింగ్:** కస్టమర్ లేదా డ్రైవర్ ట్రైన్ చేసేటప్పుడు, సహాయపు మరియు ప్రమాదాల నుండి మానవ తప్పిదాలను తగ్గించడానికి ఆటోమేటెడ్ ట్రాక్‌లు ఉపయోగిస్తాయి.
**2 సంక్లిష్ట మార్గాలు:** ఆటోమేటెడ్ ట్రాక్‌లు వివిధ రకాల రోడ్డు పరిస్థితులను అనుకరిస్తూ డ్రైవర్‌కు సరైన మార్గాలను చూపిస్తాయి. ఈ విధంగా ఆటోమేటెడ్ ట్రాక్‌లు డ్రైవింగ్ పరీక్షలు లేదా ట్రైనింగ్‌లో అత్యంత ఉపయోగకరమైన సాధనంగా మారాయి.

# హడలెత్తిస్తున్న హైడ్రా

## - కోహెడలో అక్రమ కట్టడాల కూల్చివేతలు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామంలోని 951, 952 సర్వే నెంబర్లలోని అనధికార నిర్మాణాలపై హైడ్రా ఆదివారం కూల్చివేత కార్యక్రమాన్ని చేపట్టింది. రాధే ధామమ్ లే అవుట్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు హైడ్రా ఈ చర్యలు చేపట్టింది. కోహెడ ప్రాంతంలో ఓ రియల్టర్ కొందరు వ్యక్తులకు చెందిన ప్లాట్లను కబ్జా చేసి, దర్జాగా ఫామ్ హౌజ్ నిర్మించుకున్నాడు. దీనిపై ప్లాట్ ఓనర్స్ ఎన్ని ఆఫీసుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకపోయింది. దీంతో 170 మంది ప్లాట్ ఓనర్స్ హైడ్రాను సంప్రదించారు. ప్రతీ సోమవారం హైడ్రా కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి ఫిర్యాదు చేశారు. కోహెడ గ్రామంలో సర్వే నెంబర్ 951, 952 లోని 7.258 గుంటల భూమిని ఓ రియల్టర్ కబ్జా చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కోహెడ ప్లాట్ ఓనర్స్ ఫిర్యాదు పై విచారణ చేపట్టారు.
ఆదివారం భారీ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. దీంతో తమకు న్యాయం జరిగిందని ప్లాట్ ఓనర్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ ఫిర్యాదుపై స్పందించి న్యాయం చేసిన హైడ్రాకు కృతజ్ఞతలు చెబుతున్నారు.

# మార్కిస్ట్ లెనినిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా[రెడ్ ఫ్లాగ్]

## - భారతీయ వలసదారుల బహిష్కరణ - మధ్యయుగం, చీకటి యుగాలను తలపిస్తుంది

## - బానిస సంకెళ్లతో బంధించి సైనిక విమానాల్లో తరలించటం దారుణం

**కొచ్చిన్ (ప్రశ్న న్యూస్)** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోవసారి అధికారం వలస జాతీయులకు శాపంగా మారింది. స్వదేశీయులను ఆర్థిక, రాజకీయ, ఉపాధి సంక్షోభం నుంచి విముక్తి చేయటానికి విదేశీయులను బూచీగా చూపిస్తున్నారు. పొట్టచేతపట్టుకుని, బతుకుదెరువు కోసం వెళ్లిన వారి శ్రమను దోచి, తక్కువ వేతనాలకు వెట్టిచాకిరి చేయించుకున్నదిగాక, విదేశీ వలసవాదులని, అక్రమ వలసదారులని, ఏటువంటి ఫోరసత్వ ఆధారాలు లేవని బయటకు బలవంతంగా తరలింపు ఏ ప్రజాస్వామ్యానికి అద్దపడుతుంది.

ఆయన పరిపాలన వివిధ దేశాలకు వలస వచ్చినవారిని బహిష్కరించడం, మధ్యయుగ బానిసల మాదిరిగా వారికి సంకెళు ్ళ వేయడం, బంధించడం ప్రాథమిక మానవ హక్కులను ఉల్లంఘించే దూకుడు చర్యలలో అత్యంత అమానవీయమైనది కాదా! అంతర్జాతీయ మానవహక్కుల ఉల్లంఘన కాదా. ప్రపంచ న్యాయసూత్రాలు వారికి వర్తించావా! ప్రపంచం ప్రజలు ట్రంప్ అనాగరిక చర్యలను ఖండించరా.? కొలంబియా, మెక్సికో, బ్రెజిల్ వంటి దేశాలు గట్టిగా ఖండించబడ్డాయి. వారిలో కొందరు ఈ అమానవీయ చర్యకు పాల్పడటానికి యుఎస్ సైనిక విమానాలకు వాయు స్థలాన్ని కూడా తిరస్కరించినప్పుడు, వారి పౌరులను తిరిగి తీసుకురావడానికి వారి స్వంత వైమానిక రవాణా మార్గాలను పంపినప్పుడు, భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలన దాని సామ్రాజ్యవాద యజమానులకు సిగ్గు లేకుండా మోకరిల్లింది. యుఎస్ సైనిక విమానాన్ని తన పౌరులను గొలుసులతో భారతీయ మట్టి పైకి దిగడానికి అనుమతించడం ద్వారా మోడీ పాలన నికృష్టచర్యకు తలవంచింది. భారతీయులకు ఈ చర్య అవమానం. అమానుషం. ఏమైంది బిజెపి దేశభక్తి. ఏమైంది ఆర్ ఎస్ ఎస్ స్వదేశీవిధానం. ఆ భారతీయులు హిందువులు కాదా.
ఆమెరికన్ సామ్రాజ్యవాదం యొక్క దారుణమైన ఈ చర్యను, దానికి మోడీ పాలన మౌనంగా సమర్ధనను మా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.



# అనంతపురం జిల్లాలో దార్ గ్యాంగ్ కలకలం

## - ముగ్గురిని అరెస్ట్ చేశామన్న జిల్లా ఎస్పీ



అనంతపురం (ప్రశ్న న్యూస్) అనంతపురం జిల్లాలో గత కొన్ని రోజులుగా దార్ గ్యాంగ్ కలకలం రేగింది. మధ్యప్రదేశ్ కు చెందిన ఈ దార్ గ్యాంగ్ చోరీలు చేయడంలో ఆరితేరింది. అనంతపురం జిల్లాలో ఈ ముఠా సభ్యుల కదలికలు ఉండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పలువురు దార్ ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై జిల్లా ఎస్పీ పి.జగదీశ్ నేడు మీడియా సమావేశం నిర్వహించారు. దార్ గ్యాంగులోని ముగ్గురిని అరెస్ట్ చేశామని, మరో ఇద్దరు పరారయ్యారని వెల్లడించారు. నిందితుల నుంచి రూ.90 లక్షల విలువైన ఆభరణాలు, రూ.19.35 లక్షల నగదు, 3 బైకులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దార్ ముఠా సభ్యులు గత నెలలో అనంతపురంలో మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారని ఎస్పీ వివరించారు. ఈ ముఠాలోని ఒక సభ్యుడిపై ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో ఏకంగా 32 కేసులు ఉన్నాయని వెల్లడించారు.

# మనవడి చేతిలో హత్యకు గురైన పారిశ్రామికవేత్త

## - 73సార్లు పొడిచి చంపిన నిందితుడు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అన్నారు పెద్దలు సమాజంలో పరిస్థితులు చూస్తుంటే అది నిజమే అనిపిస్తోంది. ఆస్తి తగదాలతో ప్రముఖ పారిశ్రామికవేత్త, వెల్జాన్ గ్రూప్ సంస్థల అధినేత వెలమాటి చంద్రశేఖర జనార్ధన్‌రావును ఆయన సొంత మనవడే కత్తితో పొడిచి అతి దారుణంగా హతమార్చాడు. ప్రముఖ పారిశ్రామికవేత్త వెల్జాన్ గ్రూప్ సంస్థల అధినేత వెలమాటిచంద్రశేఖర్ జనార్ధన్‌రావు( వీసీ) దారుణ హత్యకు గురయ్యారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడలో ఆయన నివాసంలో కుమార్తె కుమారుడు కీర్తితేజ కత్తితో ఆయన 73 సార్లు పొడిచి చంపాడు. అడ్డుకోబోయిన కుమార్తె పైనా దాడి చేశాడు. ఈఘటనలో చంద్రశేఖర జనార్దన్‌రావు అక్కడికక్కడే మృతిచెందగా ఆయన కుమార్తె తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.

### కష్టపడి ఎదిగి

ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు ప్రాంతానికి చెందిన వెలమాటి చంద్రశేఖర్ జనార్ధనరావు కష్టపడి పారిశ్రామికవేత్తగా ఎదిగారు. వివిధ సంస్థలు స్థాపించారు. వెల్జాన్ గ్రూప్ పేరిట మోటార్లు,హైడ్రాలిక్ పంపులు, ప్రెషర్ పంపులు తయారీరంగంలో దాదాపు 55 ఏళ్ల అనుభవం ఉన్న ఆయన కోట్లాది రూపాయలు సంపాదించారు. ఎన్నో దాతృత్వ సేవల ద్వారా గుర్తింపు పొందిన వీసీ...తన సంపాదనలో ఎక్కువ భాగం దానదర్మాలు చేసేవారు. తన పుట్టిన ప్రాంతమైన ఏలూరు ప్రభుత్వాసుపత్రికి పలు దఫాలుగా రూ.40 కోట్లు విరాళంగా అందజేశారు.అలాగే తిరుమల తిరుపతి దేవస్థానానికి సైతం మరో రూ.40 కోట్లు ఇచ్చారు. ఏపీ,తెలంగాణలో పలు స్వచ్ఛంద సంస్థలకు సైతం భారీగా విరాళాలు అందజేశారు. జీవిత చరమాంకంలోకి చేరిన ఆయన తన సంస్థ బాధ్యతలను వారసులకు అప్పగించి విశ్రాంతి తీసుకుందామనుకున్న క్రమంలో ఆస్తి తగాదాలు తలెత్తాయి. ఇటీవల పెద్ద కుమార్తె కుమారుడైన శ్రీకృష్ణను వెల్జాన్ సంస్థకు డైరెక్టర్‌గా నియమించారు. అలాగే మరో కుమార్తె సరోజినీదేవి కుమారుడు కిలారు కీర్తితేజకు రూ.4 కోట్ల విలువైన షేర్లను బదిలీ చేశారు. దీంతో చిన్న కుమార్తె, మనుమడు కొన్నిరోజులుగా గొడవపడుతున్నారు. ఆస్తిని సమానంగా పంచాలని కోరుతున్నారు. ఈక్రమంలోనే గురువారం రాత్రి సరోజినీదేవి తన కుమారుడు కీర్తితేజతో కలిసి తండ్రి వద్దకు వచ్చింది. ఆస్తి విషయమై మరోసారి వారిరువురు చంద్రశేఖర జనార్ధనరావుతో గొడవపడ్డారు. తాతతో మనవడు తీవ్రస్థాయిలో వాగ్వాదానికి దిగాడు. ఈక్రమంలో తండ్రికి టీ తెచ్చేందుకు సరోజనీదేవి ఇంట్లోకి వెళ్లగా అదే అదునుగా కీర్తితేజ తన వెంట తెచ్చుకున్న పదునైన కత్తితో తాతను తాతను 73 సార్లు పొడిచాడు. అరుపులు, కేకలు విన్న సరోజినీదేవి పరుగున వచ్చి కుమారుడిని అడ్డుకుంది. ఆమెపైనా కత్తితో దాడి చేసి నాలుగుచోట్ల పొడిచాడు. పనివాళ్లు అడ్డుకోబోగా వారినీ చంపేస్తానని బెదిరించి అక్కడి నుంచి పరారయ్యాడు. గాయపడిన ఇరువురిని ఆస్పత్రికి తరలించగా జనార్ధన్‌రావు అప్పటికే మృతిచెందగా సరోజనీదేవి జూబ్లీహిల్స్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. హంతకుడు కీర్తితేజ కోసం పోలీసులు గాలిస్తున్నారు. అతను మాదకద్రవ్యాలకు బానిసయ్యాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మత్తులో ఉండబట్టే విచక్షణ కోల్పోయి తాత,తల్లిపై దాడి చేసిఉంటాడని భావిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన సరోజనీదేవి కోలుకుంటున్నారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగులపై రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర చేస్తోంది: ఎంపీ రఘునందన్..

**సిద్దిపేట (ప్రశ్న న్యూస్):** తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీది ముగిసిపోయిన చరిత్రని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఇక రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ మాత్రమే మిగిలాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పని కూడా త్వరలో అయిపోతుందని, 14 నెలల రేవంత్ రెడ్డి పాలనలో హామీలేమీ అమలు కాలేదని మండిపడ్డారు. సిద్దిపేట బీజేపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. "తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలువాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరో ఆ పార్టీ ఇంతవరకూ ప్రకటించలేదు. అన్ని తామేనని చెప్పుకునే ఆరడుగుల పొడుగున్న హరీశ్ రావు.. పక్కనే పదేండ్లు పాలించిన వ్యక్తి ఉన్నా మీ అభ్యర్థి ఎవరంటే చెప్పడం లేదు. మేము లెగిస్తే ఆగమంటారు.. కానీ లేవడం లేదు. బీఆర్ఎస్ వాళ్లవి ఉత్తరకుమార ప్రగల్భాలు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితమై తలకాయలు ఎక్కడ పెట్టుకోవాలో తెలియని స్థితి వారిది. వాళ్లు మళ్లీ పోటీకి దిగితే వారెంటో.. మనమేంటో తెలుస్తుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588